

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 28 ఆగష్టు 2024 13 పేజీలు


## వసతి గృహాలను
# అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి

- విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడండి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య, చొప్పదండి**

బీసీ, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం చొప్పదండి మున్సిపాలిటీలోని బీసీ, వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ వసతి గృహాలను స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ప్రఫల్ దేశాయ్ తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో గదులను



పరిశీలించారు. విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, విద్యా బోధన,హాస్టల్ పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను అధికారులను సిబ్బందిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంటగదిని సందర్శించి విద్యార్థుల కోసం సిద్ధం చేసిన వంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం వసతి గృహాలను మరింత బలోపేతం చేస్తున్నదని తెలిపారు. వారికి అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని విద్యతో పాటు సకల వసతులు కల్పిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ ఆశయాన్ని అధికారులు సిబ్బంది వమ్ము చేయకుండా మెలగాలని (మిగతా 2లో)

## ప్రతి రోజు ఇండ్ల నుంచి
# చెత్త సేకరణ చేయాలి

- ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్డు మరమ్మతులకు చర్యలు
- విద్యా ప్రమాణాలు పెంపు దిశగా ప్రత్యేక కార్యాచరణ అమలు
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

2లో

**సూర్య, సెంటినరీ కాలనీ**



## మానవత్వమే మన మతం
# అనే విషయాన్ని మరవచిపోవద్దు

- పండుగలను అందరం కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకుందాం
- సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాల ను నమ్మవద్దు
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని:**

మనమంతా మనుషులం.. మానవత్వమే మన మతం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఉన్న అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్- ఉన్- నబీ ల పండుగల (మిగతా 2లో)






## నేను బీసీ మహిళ అయినందుకే
# మేయర్ సునీల్ రావు అవమానపరిచాడు

- డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప హరి శంకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

డిప్యూటీ మేయర్ బీసీ మహిళ అయినందుకే మేయర్ సునీల్ రావు అవమానపరిచాడని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప హరి శంకర్ ఆరోపించాడు.కరీంనగర్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మేయర్ సునీల్ రావు వ్యవహార శైలితో గత (మిగతా 2లో)




## అడ్రియాల గనిని సందర్శించిన కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

2లో



## ఎమ్మెల్సీ కవిత పై ఈడీ
# అక్రమ కేసులో చివరికి న్యాయమే గెలిచింది

- మాజీ మంత్రి కొప్పుల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2లో



# నేను బీసీ మహిళ అయినందుకే మేయర్ సునీల్ రావు అవమానపరిచాడు

(మొదటి పేజీ తరువాయి)

నాలుగున్నర సంవత్సరాలుగా కుమిలిపోతున్నాం అని అన్నారు.బీసీ మహిళ ఇన్చార్జ్ మేయర్ పదవికి కూడా పనికిరాదా... అగ్రవర్ణాలనే అహంకారంతో బీసీలను... మేయర్ సునీల్ రావు అవమానపరుస్తున్నాడు అని అన్నారు.మేయర్ వ్యవహార శైలిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళాం.మేయర్ సునీల్ రావు ఆగస్టు 23 నాడు అమెరికా పర్యటనకు వెళ్ళే విషయం... డిప్యూటీ మేయర్ అయినా నాకు... మాట వరుసకు కూడా చెప్పలేదని అన్నారు. మేయర్ 33 రోజులు వెళ్తున్నడని ఆయన ఫ్లైట్ టికెట్ చూసిన తర్వాత తెలిసిందని అన్నారు.మున్సిపల్ యాక్ట్ ప్రకారం 15 రోజులు కానీ అంతకన్నా ఎక్కువ రోజులు మేయర్ అందుబాటులో లేకుంటే... డిప్యూటీ మేయర్ కు చార్జి ఇవ్వాలని చట్టం చెబుతుంది.దానితో మేయర్ 33 రోజులు విదేశాలకు వెళ్తున్నాడని... డిప్యూటీ మేయర్ గా మాకు బాధ్యత ఉన్నందున మాకు మేయర్ గా ఇన్చార్జి ఇవ్వాలని కలెక్టర్ ను కోరాం అని అన్నారు.దీనితో మున్సిపల్ యాక్ట్ ప్రకారం డిప్యూటీ మేయర్ కు బాధ్యత ఇవ్వాలనిస్పందించిన కలెక్టర్ అమెరికా వెళ్ళిన మేయర్ కు నోటీసు పంపించారు.ఆ నోటీసుకు జవాబుగా మేయర్ సునీల్ రావు నెల రోజుల కొరకు వచ్చింది వాస్తవమే.. కాని నేను సెప్టెంబర్ 6 వరకు ఇండియా కు వస్తున్నానట... కలెక్టర్ కు మెసేజ్ చేశారని తెలిసింది. కలెక్టర్ నోటీసు ఇచ్చిన వెంటనే డిప్యూటీ మేయర్ మా పార్టీ యేనని... ఆవిడకు ఇంచార్జ్ ఇవ్వండి అని చెప్పాల్సింది పోయి... హుటాహుటిన టికెట్ రద్దు చేసుకొని రావడం చూస్తే నగరపాలక సంస్థలో నలుగున్నరేళ్లలో ఎన్ని తప్పులు జరిగాయోనని అనుమనించాల్సి వస్తోందని ఆరోపించారు. జూన్ 25 తేదీ రోజే 33 రోజులు కొరకు అప్ అండ్ డౌన్ ఫ్లైట్ టికెట్ తీసుకున్న మేయర్... రెండు నెలల తర్వాత అమెరికా వెళ్లారు. 14 రోజులు మాత్రమే అమెరికాకు వెళ్లే ఉద్దేశముంటే... గత 2 నెలలుగా టికెట్ ను ఎందుకు 14 రోజులకు మార్చుకో లేదని ప్రశ్నించారు.మేము ఇన్చార్జి బాధ్యతలు కలెక్టర్ ని అడగగానే హుటాహుటిన 33 రోజుల టికెట్ కేన్సిల్ చేసుకొని 14 రోజులకే తిరిగి వస్తున్నాడు అంటే కేవలం బీసీ మహిళ అయిన నాకు ఇన్చార్జి ఇవ్వడం ఇష్టం లేకనే అని అర్థం అవుతుంది అని అన్నారు.ఈ విషయాన్ని కరీంనగర్ ప్రజలు పార్టీ శ్రేణులు గమనించాలి. మేయర్, డిప్యూటీ మేయర్ లం ఇద్దరం ఒకే పార్టీకి చెందిన వారమే... అయినా 15 రోజుల కంటే తక్కువ రోజులు విదేశాలకు వెళ్ళినా ఒక్కటే పార్టీ కి చెందిన మాకు బాధ్యత ఇవ్వరాదా...? ఇది నాకు జరిగిన అవమానం కాదా...అని ప్రశ్నించారు. ఒక బీసీ మహిళగా నాకు ఇన్చార్టి మేయర్ గా అవకాశం ఇవ్వద్దనే దురుద్దేశం తో వెళ్ళేటప్పుడు చెప్పక పోవడం, చార్జి ఇవ్వాలని కలెక్టర్ కు విన్న వించగానే నెల రోజుల పర్యటనను 15 రోజుల్లో ముగించుకొని తిరిగి వస్తున్నాడంటే ఒక్కసారి కరీంనగర్ ప్రజలు ఆలోచించాలి, అర్థం చేసుకోవాలి.నాలుగున్నర సంవత్సరాలుగా డిప్యూటీ మేయర్ గా మాకు ఎటువంటి గౌరవం ఇవ్వకున్నా... పార్టీ విధేయులుగా మౌనంగా ఉన్నాం.కానీ బీఆర్ఎస్ పార్టీ కి సంబంధించిన మాకు ఇంతటి అవమానం చేసిన మేయర్ పై పార్టీ అధిష్టానం చర్య తీసుకోవాలి అని అన్నారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే మేయర్ కు బీసీ ల పట్ల మహిళల పట్ల ఉన్న గౌరవం ఎంత ఉంది అనేది అర్థం అయిపోతుంది అని అన్నారు.బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ 33 రోజుల అమెరికా పర్యటన కోసం టికెట్ కొనుక్కున్న మేయర్ సునీల్ రావు 14 రోజులకే వెనక్కి వస్తుండడంలో ఆంతర్యం ఏమిటి.. నగరపార్టి అధ్యక్షునిగా ఉన్న నాకు అమెరికా వెళు తున్నట్టు మాట వరసకు కూడా చెప్పలేదు అని అన్నారు.జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారు.. ఓవైపు వర్షాకాలం ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు... వినాయక చవితికి ఎలాంటి ఏర్పాట్లు కూడా చేపట్టలేదు.ఇలాంటి పరిస్థితుల్లో డిప్యూటీ మేయర్ కు ఇన్చార్జి ఇవ్వకుండా యూఎస్ ఎలా వెళ్లావు.మేము ఫుల్ ఛార్జ్ అడగలేదు... కేవలం ఇంచార్జ్ మాత్రమే అడిగాము అని అన్నారు. ఇంచార్జి మేయర్ పదవిని బిసి మహిళకు ఇచ్చే అర్హత కూడా లేదా...డిప్యూటీ మేయర్ పదవి మాకు సునీల్ రావు పెట్టిన భిక్ష కాదు అని అన్నారు.33 మంది బిఆర్ఎస్ కార్పొరేటర్లు... ఏడుగురు స్వతంత్ర కార్పొరేటర్లు... మరో ఏడుగురు ఎంఐఎం కార్పొరేటర్లు మేయర్ గా సునీల్ రావు ను డిప్యూటీ మేయర్ గా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో డిప్యూటీ మేయరుగా నన్ను ఏ అధికారిక కార్యక్రమానికి పిలిచిన పాపాన పోలేదు. మేయర్ వ్యవహార శైలి చూస్తుంటే మున్సిపాలిటీలో పెద్దఎత్తిన అవినీతి జరిగినట్టు అర్థమవుతుంది. రేపటినుండి మున్సిపాలిటీలో ప్రతి సెక్షన్ వైజ్ గా సమాచారం తీసుకొని తప్పులు జరిగితే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెలికి తీయడమే ధ్యేయంగా పనిచేస్తాం అని అన్నారు. మేయర్ సునీల్ రావు అమెరికా పర్యటనపై మా అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లిన తర్వాతే కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళాం ఇప్పుడు కూడా మా అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లేందుకే మీడియా ముందుకు వచ్చాము. ఇది ముమ్మాటిగా బీసీ మహిళకు జరిగిన అవమానమే.బిసి ఆడబిడ్డకు జరిగిన అవమానంపై బీసీలు, పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కరీంనగర్ ప్రజలు ఆలోచించాలి అని అన్నారు.

# మానవత్వమే మన మతం అనే విషయాన్ని మరవచిపోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రతి మతంలో కొన్ని సుగుణాలుంటాయని వాటిని మాత్రమే పరిగణలోకి తీసుకొని ఒకరిని ఒకరు సోదర భావంతో సంతోషంగా పండుగలు జరుపుకోవాలని కోరారు. మంచితనం, మానవత్వం అనే సద్గుణాలు లేని మతం యేదైనా సంస్కరించబడాల్సిందేనని,'మంచి-చెడ్డలు' రెండే మతములు అనే సూక్తికి తిరుగు లేదని అన్నారు. ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో, శాంతియుతంగా జరుపుకోవాలనే సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

గత ఏడాది రామగుండం కమిషనరేట్ పరిధిలో 4253 లో మంచిర్యాల జోన్ పరిధిలో -1981, పెద్దపెల్లి జోన్ పరిధిలో-2272 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఏడాది విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్ లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం ద్వారా విగ్రహాలకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీంతో నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లను పర్యవేక్షించడం జరుగుతుందని సీపీ వివరించారు. గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీ వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నిరంతర నిఘా ఉంటుందని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, ఇతరాత్ర ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అన్నారు. నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు వ్యక్తులు తప్పనిసరిగా ఉండాలని, పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తామని, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది తెలిపారు. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, పుకార్లు, ఇతరుల మనోభావాలు తీసేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని, ప్రజలు ఆ పోస్టులను చూసి ఆవేశపడకుండా సంయమనం పాటించాలని, సోషల్ మీడియాలో వస్తున్నవి నిజామా లేక అబద్ధమా అనే విషయాలను స్థానిక పోలీసులను అడిగి తెలుసుకొని నిర్ధారించుకోవాలని కోరారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100, కమీషనరేట్ కంట్రోల్ రూం 8712656597 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఎవరైనా, ఎంతటి వారైనా సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా, శాంతి భద్రతల సమస్య కు కారకులు అయితే అట్టి వారి పై చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని సీపీ శ్రీనివాస్ హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో పెద్దపల్లి డీసిపి చేతన, మంచిర్యాల డీసిపి ఏ.భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, ఏఆర్ ఏసిపి ప్రతాప్ తదితరులతోపాటు కమిషనరేట్ పరిధిలోని సిఐలు, ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, ఆయా మతాల మత పెద్దలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత పై ఈడీ అక్రమ కేసులో చివరికి న్యాయమే గెలిచింది

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఢిల్లీ లిక్కర్ పాలసీతో ఎలాంటి సంబంధం లేకున్నా ఎమ్మెల్సీ కవిత పై ఈడీ అక్రమంగా కేసులు బనాయించి 168 రోజులు జైల్లో వేయించడం బాధాకరం అని, చివరికి న్యాయమే గెలిచిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.లిక్కర్ పాలసీ తో కవిత కి ఎలాంటి సంబంధం లేదని, వారి వద్ద నుంచి ఎలాంటి ఆధారాలు లభించలేదన్నారు.ఎలాంటి ఆధారాలు చూపకుండా అక్రమంగా 168 రోజులు జైల్లో పెట్టారని.. రాజకీయ ప్రేరేపిత కేసులో చివరకు న్యాయమే గెలిచిందని, కవిత కడిగిన ముత్యంలా బయటకు వస్తున్నారని, తాము ముందు నుంచే చెప్పామన్నారు.ఇది రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఆయన పేర్కొన్నారు. చివరికి న్యాయమే గెలిచిందన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి రోజు ఇండ్ల నుంచి చెత్త సేకరణ చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి రోజు గ్రామాలలో ఇండ్ల నుంచి చెత్త సేకరణ చేయాలని , పారిశుధ్య నిర్వహణ పట్ల అధిక ప్రాధాన్యత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో మంగళవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష విస్తృతంగా పర్యటించారు. కలవచర్ల గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పంచాయతీ రోడ్లు పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ కట్టుదిట్టంగా చేపట్టాలని, ప్రతిరోజు ప్రతి వార్డు, గ్రామంలోని ఇండ్ల నుంచి తప్పనిసరిగా చెత్త సేకరించాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ ద్వారా ఎరువుల తయారీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో త్రాగునీటి సరఫరా నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని, రెగ్యులర్ గా నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. గ్రామంలో రెగ్యులర్ గా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఫాగ్గింగ్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలోని ఆలయ సమీపంలో రోడ్డు పరిస్థితి గమనించిన కలెక్టర్ ఉపాధి హామీ పథకం కింద ఈ రోడ్డు పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలోని పాఠశాలల్లోని విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరీక్షించిన కలెక్టర్, ప్రతి విద్యార్థి యొక్క ప్రాథమిక ప్రమాణాలు పెంపొందించే దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ రామగుండం లోని సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసి గురుకులాల్లో వచ్చిన సమయం మార్పుల గురించి విద్యార్థినుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. గురుకుల పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శైలజ రాణి, మండల పంచాయతీ అధికారి దేవరకొండ ఉమేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.మాధవి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అడ్రియాల గనిని సందర్శించిన కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశంలోని అతి పెద్ద అడ్రియాల లాంగ్ వాల్ గనిని మంగళవారం కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ దర్శన్ కుమార్ సోలంకి సందర్శించారు. ఈ సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అడ్రియాల లాంగ్ వాల్ గని యొక్క బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను తెలియజేసి, గనిలో వినియోగిస్తున్న యంత్రాలు, భద్రత పరంగా తీసుకుం టున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనం తరం గని లోనికి వెళ్లి లాంగ్ వాల్ పని ప్రదేశాలను సందర్శించి పరిశీలి ంచారు. వీరితో ప్రాజెక్ట్ అధికారి కొలిపాక.నాగేశ్వరరావు, ఎస్వోటు జీ.ఎం రామ్మోహన్, అధికారులు టి.రఘురాం, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# వసతి గృహాలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులకు ఏ ఇబ్బంది రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. గదులు వాష్రూమ్స్ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, వ్యాధుల నివారణకు కృషి చేయాలని సూచించారు. వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

## ఆరోగ్య కేంద్రం సందర్శన



చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు, ప్రతిరోజు ఓపి తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని సూచించారు. మంగళ వారం జరిగిన ఆరోగ్య మహిళ క్లినిక్ ను పరిశీలించి మహిళలకు పలు సూచనలు చేశారు. హాస్పిటల్ పరిశుభ్రతకు ప్రాధాన్య ఇవ్వాలని ప్రతి రోజు తప్పకుండా శుభ్రం చేయాలని సూచించారు. ప్రతి మంగళవారం జరిగే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ శాఖలు అన్ని పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. విద్యార్థు లకు విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయించడంపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సరస్వతి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, వైద్యాధికారులు, సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేయర్ సునీల్ రావును భర్తరఫ్ చేయాలి

**- పదవికి ఎసరు వస్తుందని ఇతరులకు బాధ్యతలు అప్పగించలేదా..? - గోప్యంగా అమెరికాకు వెళ్లడంలో ఆంతర్యం ఏమిటో...**

**- పాలన గాలికి వదిలేసి విదేశీ పర్యటన అవసరమా..? - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగర పాలనను గాలికి వదిలేసి ఎవరికి చెప్పా పెట్టకుండా గోప్యంగా అమెరికాకు వెళ్లిన మేయర్ సునీల్ రావును జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు కోరారు. ఎవరికి తెలియకుండా గోప్యంగా విదేశీ పర్యటనకు వెళ్లాల్సిన అవసరం ఎందుకొచ్చిందో కరీంనగర్ ప్రజలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. మేయర్ సడన్ గా అమెరికా పర్యటనకు వెళ్లడంతో నగర ప్రజల్లో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. మేయర్ బాధ్యతలు ఇతరులకు అప్పగించకుండా ఎవరికి తెలియకుండా అంతుచిక్కకుండా విదేశీ పర్యటనకు వెళ్లడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని మండిపడ్డారు. స్మార్ట్ సిటీ పనుల్లో దోచుకున్న డబ్బును అమెరికాలో దాచడానికి వెళ్ళాడనే అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారని.. ఇది నిజమేనా.. నిజమే అయితే.. దీనిపై ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేక కరీంనగర్ అభివృద్ధి కోసం పెట్టుబడులు తీసుకురావడానికి వెళ్తే బహిరంగంగా ప్రకటించాల్సి ఉండేదన్నారు. దొంగ చాటున వెళ్లడంలో అసలు ఉద్దేశం ఏంటో వెల్లడించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు ఇంకా అనేక ఆరోపణలు మూట కట్టుకున్న మేయర్ కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. 15 రోజులకు పైగా అధికారిక విధులకు హాజరు కాకపోతే మున్సిపల్ చట్టం ప్రకారం ఇన్చార్జి మేయర్ బాధ్యతలు డిప్యూటీ మేయర్ కు లేదా కలెక్టర్ కు అప్పగించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నిబంధన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అమెరికా వెళ్ళిన మేయర్ సునీల్ రావును కలెక్టర్ తక్షణమే పదవి నుంచి భర్తరఫ్ చేయాలని కోరారు. కరీంనగర్ లో అనేక సమస్యలు చుట్టుముట్టిన వేళ అనుకోకుండా సడన్ గా అమెరికాకు వెళ్లడం.. ఇన్చార్జి మేయర్ బాధ్యతలు ఇతరులకు అప్పగించకపోవడం దారుణమని విమర్శించారు. ఇతరులకు బాధ్యతలప్పగిస్తే తన పదవికి ఎసరు వస్తుందని భావనతోనే ఎవరికి



బాధ్యతలు అప్పగించకుండా విదేశీ పర్యటనకు వెళ్లారని ఆరోపించారు. కరీంనగర్లో పందులు దోమల స్వైర విహారం ప్రజలంతా విష జ్వరాలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. పరిశుభ్రత పై దృష్టి పెట్టకుండా విలాసం కోసం విదేశీ పర్యటనకు వెళ్లడం అవసరమా అని ప్రశ్నించారు. కరీంనగరంలో గత ప్రభుత్వ పాలనలో మంజూరైన స్మార్ట్ సిటీ పనులు అద్వానంగా చేపట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. ఈ వ్యవహారంలో మేయర్ కీలక పాత్ర పోషించాలని, ఎక్కడ అవినీతి బయటపడుతుందోనని భయపడు తున్నారని పేర్కొన్నారు. మేయర్ అమెరికా పర్యటనపై బీజేపీ కార్పొరేటర్లు పెదవి విప్పకపోవడం వారి మధ్య ఉన్న బంధం బయటపడుతున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకులపై ఒంటి కాళ్ళు పై లేచే బిజెపి నాయకులు, ఆ పార్టీ కార్పొరేటర్లు మేయర్ అమెరికా పర్యటనపై ఎందుకు స్పందించడం లేదో వివరణ ఇవ్వాలని వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**సూర్య, చిగురు మామిడి...**



చిగురుమామిడి గ్రామానికి జిల్లా పరిషత్ నుండి 15వ ఆర్థిక సంఘం నిధులు 3 లక్షలు సిమెంట్ రోడ్డు పనులకు మంజూరు కాగా మంగళవారం అన్న సమ్మయ్య ఇంటి నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వరకు స్థానిక మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పనులు ప్రారంభిచారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి సభ్యులు గీకురు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అతి తక్కువ సమయంలోనే చిగురుమామిడి మండల సమగ్ర అభివృద్ధికి 5 కోట్ల వరకు మంజూరు చేయించి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఉపాధి హామీ నిధులతో పాటు తాగునీటి సమస్యకు 33 లక్షలు, పంచాయతీరాజ్ విభాగానికి 47లక్షలు, 9 గ్రామాలకు 45 లక్షలు, మండలంలోని 21 పాఠశాలల మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు కాబడి సకాలంలో పూర్తవుతున్నాయన్నారు. మంత్రి కి ఇక్కడి సమస్యల పట్ల అవగాహన ఉండి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారన్నారు. రాబోయే కాలములో అధిక నిధులు తెప్పించి ఈ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఏఈ నిరంజన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనుకయ్య, పూల లచ్చిరెడ్డి, పొన్నం సంపత్, దులిమిట్ట నర్సింహారెడ్డి, పోతర్ల శివాంజనేయులు, లోక తిరుపతి రెడ్డి, సందేబోయిన రాజు, అన్న సమ్మయ్య, నిలుగొండ తిరుపతి, గడ్డం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వాలను పూర్తి చేయండి

**సూర్య, హుజురాబాద్**



బిజెపి పార్టీ సభ్యత్వాలను గడువు లోగా పూర్తి చేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ లో బిజెపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు రాముల కుమార్ మాట్లాడుతూ ప్రతి బిజెపి కార్యకర్త కొత్త కార్యకర్తల సభ్యత్వాలను చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముప్పు మహేష్, పంజాల రాజేష్, కొన్ని ప్రవీణ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కాసిరెడ్డి విజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి, పరిపెల్లి కొండల్ రెడ్డి, మత్రి రవీందర్, పంజాల లక్ష్మి, కంకణాల స్వామి, బైరెడ్డి సంపత్ రెడ్డి, నరెడ్ల చైతన్య రెడ్డి, దేవ గౌడ, చిరంజీవి పాల్గొన్నారు.

## మూడు రోజులపాటు ఎస్ .జి .ఎఫ్ గేమ్స్

**సూర్య, చిగురు మామిడి...**

చిగురు మామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 3,4,6 తేదీలలో ఎస్ .జి. ఎఫ్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు ఎస్ జి ఎఫ్ మండల కన్వీనర్, మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అథ్లెటిక్స్ నిర్వహించినట్లు తెలిపారు. 3వ తేదీన బాలికలకు,4వ తేదీన బాలురకు ఆటలు పోటీలు నిర్వహించడం జరుగుతుందని అలాగే 6వ తేదీన అథ్లెటిక్స్ నిర్వహించనున్నట్లు తెలియచేశారు .అండర్ 14, అండర్ 17 విభాగాలలో బాలికలు, బాలురు లకు అండర్ 17 క్రీడలు నిర్వహించబడునని, అండర్ 14 విభాగంలో 1-1- 2011 తర్వాత జన్మించి, ఆరవ తరగతి పై చదివేవారు అర్హులు,అండర్ 17 విభాగంలో1-1-2008 తరువాత జన్మించిన వారు, 8వ తరగతి పైన చదివే వారు అర్హులని చెప్పారు. ఆటల పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు వారి యొక్క ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, చదివే స్కూల్ ఎలిజిబిలిటీ ఫార్ములా విధిగా తీసుకొని రావాలని పేర్కొన్నారు.

## ప్రజల్లో సహకార భావన పెరగాలి

**సూర్య, హుజురాబాద్**



నేటి యాంత్రిక యుగంలో మనుషుల మధ్య సంబంధాలు కరువయ్యాయని, ప్రజల్లో మానవత్వం, సహకార భావన పెరగాలని డాక్టర్ శనిగరం తిరుపతయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ద్రావిడ మహాసభ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ వాద దినోత్సవం సందర్భంగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో కులం, మతం, వర్గం, వర్ణం అనే భావాలతో ప్రజల మధ్య గీత ఏర్పడిందని అన్నారు. మనుషులంతా అసూయతో దూరం అవుతున్నారని, అందరూ కలిసి మెరిసి జీవించినప్పుడే సమాజం, ప్రపంచం బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్రవిడ మహాసభ నాయకులు రామ్ రాజేశ్వర్, జేఏసీ చైర్మన్ అవునూరి సమ్మయ్య, న్యాయవాది ముక్కెర రాజు, పల్కల ఈశ్వర్ రెడ్డి, మిడిదొడ్డి శ్రీనివాస్, కట్కూరి రాజేందర్, మోరే సతీష్, వేల్పుల రత్నం, ఆడేపు సురేందర్, రొంటాల సుమన్, రాం సారయ్య, తునికి సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహించిన ఆర్టీసీ ఉద్యోగులు

**సూర్య, హుజురాబాద్**

ప్రభుత్వం తమ కోర్కెలను తీర్చడంలో నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా కార్మిక జేఏసీ సూచన మేరకు మంగళవారం హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో కార్మికులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ విధులను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల కోర్కెలను తీరుస్తామని, ఎన్నికల ముందు చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నప్పటికీ ఒక్క కోరిక కూడా నెరవేర్చలేదని అన్నారు. ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీలు ఇచ్చినట్లుగానే ఆర్టీసీ కార్మికులకు కూడా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని వాగ్దానం చేసిందని, కానీ 9 నెలలు పూర్తయిన ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చలేదని అన్నారు. తమ కోర్కెల సాధన కోసం కార్మికులంతా ఏర్పడి దశల వారి ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. జెసిపి మేరకు మంగళవారం హుజురాబాద్ డిపోలోని కార్మికులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ విధులు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు టిఎస్ సింగ్, సాధుల కిషోర్, జి. శ్రీనివాస్, ఎం. రవీందర్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వావిలాల పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ కార్తీక్**

**సూర్య, జమ్మికుంట రూరల్**

వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వావిలాల పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలో డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 66 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 6 మంది జ్వర పీడితులను గుర్తించి, అక్కడే వారికీ మలేరియా కిట్స్ ద్వారా మలేరియా పరీక్షలు చేయడం జరిగి%శీ%ది. మిగతా పరీక్షల కొరకు ల్యాబ్ కి పంపించడం జరిగి%శీ%ది. బిపి, షుగర్ పరీక్షలు చేసి అవసరం ఉన్నవారికి మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులు, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులకు అవగహన కల్పించారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల పరిధిలోని అన్ని గ్రామాలలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి, నీటి నిల్వలలో ఉన్న లార్వా లను గుర్తించి వాటిని పారబోశారు. ఈ కార్యక్రమలో డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ సదానందం, ఏఎన్ఎంలు తిరుమల, శ్రీముఖి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.




## కరాటే లో అక్షర హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య, కొత్తపల్లి / రామడుగు మండలం**

కరీంనగర్ లోని రెవిన్యూ గార్డెన్ లో "ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫూ" వారు 2 వ రాష్ట్ర స్థాయి ఓపెన్ కుంగ్ ఫూ కరాటే చాంపియన్ షిప్ నిర్వహించారు.ఈ పోటీలలో అక్షర హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలలో కటా విభాగములో "గోల్డ్ మెడల్"-9 మంది విద్యార్థులు,సిల్వర్ మెడల్ లు - 3 ముగ్గురు విద్యార్థులు, బ్రాంజ్ మెడల్ లు-6 గురు విద్యార్థులు సాధించారు,అత్యధిక మెడల్స్ తో "ఓవరాల్ చాంపియన్ షిప్" కూడా సాధించారు. వీరి ప్రతిభను మెచ్చుకొని రామడుగు సురేందర్ విద్యార్థులను పథకాలతో,సర్టిఫికేట్ లతో, షీల్డ్ తో అభినందించారు.ఈ సందర్భంగా రామడుగు సురేందర్ మాట్లాడుతూ విద్యార్థులు కరాటే నేర్చుకోవడం వాళ్ల ఆత్మవిశ్వాసం పెంపొ ందుతుందని, మనోధైర్యం పెరుగుతుందని విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు కరాటే మాస్టార్ రాజు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**CHANGE OF NAME**

I AYESHA D/o AHMED MOHIUDDIN H.no. 2-1-156 Pragathi Nagar, Peddapally Dist.Have changed my name as AYESHA BEGUM D/o ABDUL SAMAD

## ఓల్డ్ హై స్కూల్ కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు

### - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల ఓల్డ్ హై స్కూల్ కు రాష్ట్ర స్థాయిలో ప్రాధాన్యత ,ప్రత్యేక గుర్తింపు ఉందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల ఓల్డ్ హై స్కూల్ లో 1 కోటి 64 లక్షలతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు పూర్తి కాగా మంగళ వారం ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణ లో నాయకులతో కలిసి మొక్కలు నాటా రు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తర గతి గదులు, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు ఇతర మౌలిక సదుపాయాలు త్వరిత గతిన పూర్తి చేసిన కాంట్రాక్టర్ కు అభినందనలు తెలిపారు. రాజకీ యాల్లోకి రాకముందు గతంలో సైతం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలు చేయటం జరిగిందన్నారు. మహిళ డిగ్రీ కళాశాల గ్రాంట్ కింద 5 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వ పాఠ శాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నార న్నారు..అమృత్ పథకం లో భాగంగా జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ప్రతి పాఠశాలలో నీటి సౌకర్యం కల్పిస్తామని, 2 వేల కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల పథకానికి నిదులు కేటాయించ డం జరిగిందన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో 50 పాఠశాలల వరకు అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు కేటాయించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గొలి శ్రీనివాస్, కమిష నర్ సమ్మయ్య, స్థానిక కౌన్సిలర్ చుక్కా నవీన్, డీఈవో జగన్ మోహన్ రెడ్డి,ప్రిన్సిపాల్ చంద్ర కళ,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ మైధం సుజా త, కౌన్సిలర్ లు కుసారి అనిల్,పిట్ట ధర్మరాజు ,కొలగని ప్రేమలత సత్యం,పంబాల రాం కుమా ర్, పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,నాయకులు అహమ్మద్, ప్రభాథ్ సింగ్ ఠాగూర్,పోతూనుక మహేష్,లవంగ శ్రీని వాస్,ప్రవీణ్ రావు, సంకె మహేష్,పూర్వ విద్యా ర్థులు టివిసత్యం ,రమణ,ఉపాధ్యాయులు విద్యా ర్థులు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల కబ్జాలపై ఉక్కుపాదం మోపె హైడ్రా చట్టం అభినందనీయం

### -కోరుట్ల డెవలప్మెంట్ ఫోరం

**సూర్య- కోరుట్ల**



చెరువులు కుంటలు బఫార్ జోన్ లతో పాటు శిఖం ఎఫ్ టి ఎల్ కాల్వలు రోడ్లు దేవాలయ పురావస్తు వక్ భూములు వాగు ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల కబ్జాదారులపై ఉక్కుపాదం మోపె హైడ్రా చట్టం అభినందనీయమని దాన్ని కోరుట్లలో కూడా అమలు చేయాలని తీర్మానించి నట్లు కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు చెన్న విశ్వనాథం, పేట భాస్కర్లు తెలిపారు. మంగళవారం కోరుట్లలోని సి ప్రభాక ర్ గ్రంథాలయంలో జరిగిన ఫోరమ్ సమావే శంలో పట్టణానికి చెందిన పలు అంశాలపై చర్చించారు, భూ కబ్జాలపై అధికారులకు పిర్యా దులు చేయాలని స్థానిక ఎంపి, ఎమ్మెల్యే, అధికా ర పార్టీ ఇంచార్జీ లను కలిసి హైడ్రా చట్టం కోరు ట్లలో అమలు జరిగేల చూడలని కోరను న్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా పట్టణా నికి చెందిన పలువురు నేతలు వివిధ సంఘాల్లో రాష్ట్ర జిల్లా స్థాయిలో ఎదిగినందుకు గాను డాక్టరే ట్, జాతీయ సేవరత్న అవార్డు పొందిన పేట భాస్కర్, జగిత్యాల మున్నూరుకాపు సంఘం జిల్లా నూతన అధ్యక్షులు చెదలు సత్యనా రాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, బండారు శంకర్ లను ఫోరమ్ నాయకులు ఘనంగా సన్మా నించారు. ఈసమావేశంలో ఫోరమ్ నాయకులు రాసకొండ పెద్ద దేవయ్య, రాదం అశోక్, షాహే ద్ మహ్మద్ షేక్, సుతారి రాములు, రాస భూమయ్య, ఆలీ నవాబ్, రామిల్ల రాంబాబు, తిరుపతి నాయక్, ఇట్యాల రాజేందర్, నాగేశ్వ రరెడ్డి, గణేష్, బుచ్చిరెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

## రైతు వేదికలో రుణమాఫీ పై స్పెషల్ కౌంటర్

**సూర్య మేడిపల్లి**



మండలకేంద్రంలోనీ రైతు వేదిక భవనంలో అర్హత ఉండి రుణమాఫీ కానీ రైతుల కొరకు మంగళవారం రోజు స్పెషల్ కౌంటర్‌ను ఏర్పాటు చేయగా మొదటిరోజు 80 దరఖాస్తులు వచ్చినట్లు మండల వ్యవసాయాధికారి మహ మ్మద్ సాహిద్ ఆలీ తెలిపారు.రుణమాఫీ కానీ రైతన్నలు రైతువేదిక వద్దకు వచ్చి నమోదు చేసుకోవాలని కోరారు.ఆధార్ కార్డు,రేషన్ కార్డు ఏవిధమైన తప్పులు ఉన్నా సరిచేసి రుణమాఫీ లిస్టులో అర్హులైన వారి పేర్లను నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు, సురేందర్ నాయక్, సాయిప్రియ,స్రవంతి,అనిల్,నరేందర్ లు,రైతులు పాల్గొన్నారు.

## మోతె చెరువును కబ్జాకు గురి కాకుండా చూడాలి

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల అర్బన్ మండలంలోని మోతె చెరువును కబ్జాకు గురి కాకుండా చూడాలని గ్రామస్తులు మంగళవారం జగిత్యాల అర్బన్ మండల తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్నేళ్ళు మోతే చెరువును కబ్జా చేస్తున్నారని, ఎఫ్టిఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, రెవెన్యూ అధికారులు మోతె చెరువు భూములను సర్వే చేసి చెరువు భూములను రక్షించాలని కోరారు.

## ఇటిక్యాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గా బి.మోహన్

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియ ర్ కళాశాల ప్రిన్సిపాల్ గా భీమనాతి మోహన్ మంగళవారం పదవి బాధ్య తలు చేపట్టారు.కాగ మోహన్ గత ఐదు సంవత్సరాల నుండి కొడిమ్యాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఇటిక్యాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా మరియు జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టగా,ఆయనకు ఉపాధ్యాయులు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఉన్నత ఫలి తాల సాధన లక్ష్యంగా ఉపాధ్యాయులతో కలిసి పని చేస్తానని తెలిపారు.

## ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన సందర్భంగా సంబరాలు

**సూర్య జగిత్యాల**



నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు మంగళవారం బెయిల్ ఇవ్వడం పట్ల బిఆర్ఎస్ నాయకులు సంబ రాలు చేసుకున్నారు. జగిత్యాల పట ్టణంలోని ఎమ్మెల్సీ ఎల్.రమణ నివాసం, పట్టణ తహసిల్ చౌరస్తా వద్ద టపా సులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఆయా గ్రామాల నాయకులు, పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై జిల్లా షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహిళల రక్షణకై చట్టాలపై అవగాహన లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహి ంచారు. మహిళల పై జరిగే నేరాలపై పోలీసులకు సంప్రదించవలసిన తీరుపై, షీ టీం యొక్క పనితీరు గురించి జిల్లా కేంద్రం లోని బొంబాయి షాపింగ్ మాల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో షి టీం వలి బేగ్ మాట్లాడుతూ మహిళల రక్షణకై వారిపై జరుగు నేరాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు షీ టీం పని చేస్తుందని అన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్య ంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుం టామని అన్నారు. మహిళల పై నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం నెంబర్‌కి 8712 670783 సంప్రదించాలని అన్నారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సఅప్, ఇన్‌స్టాగ్రామ్‌ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబం ధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. కార్యక్రమం లో షీ టీమ్ ASI వలీబెగ్, మహిళా కానిస్టేబుల్‌లు పాల్గొన్నారు.

## బీఆరెస్ పట్టణ కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణ బీఆరెస్ కమిటీ పూర్తిస్థాయి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్ తెలిపారు.ఇట్టి కమిటీ లో ఉపాధ్యక్షులు గా వాసం రాజేందర్, తిరుణగిరి రామచంద్రం,పటేల్ శివ, ప్రధాన కార్యదర్శిగా వల్లకొండ మహేష్ గౌడ్,సంయుక్త కార్యదర్శులుగా నెరేళ్ల వినోద్,లింగపెల్లి సుభాష్,కోశాధికారి గా నీలి రమేష్,అధికార ప్రతి నిధి గా మోసిన్ బాబా,కార్యవర్గ సభ్యులు గా ఇంద్రాల లక్ష్మణ్,సింగని గంగాధర్,నజీర్,మరిపెల్లి సత్యనారాయణ, రఫిక్,ఎం.రాజులను నియమి ంచినట్లు పట్టణ బీఆరెస్ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు,తురగా శ్రీధర్ రెడ్డి, మరాం పెల్లి సాయి కుమార్, కన్నాక మహే0దర్,శ్రీరాముల సత్యనారాయణ పాల్గొన్నారు.

### కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన

## భారత్ సురక్ష సమితి నాయకులు

**సూర్య జగిత్యాల**



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశా రు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ ఎంపీ కవిత బెయి ల్ విషయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని అవమానించేలా కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. తక్షణ మే కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సి ఎస్ రాజు, పుప్పాల సత్యనారా యణ,నారేందుల శ్రీనివాస్, వేముల పోచమల్లు, బడే శంకర్, లక్ష్మ రెడ్డి, వెంకట్ రెడ్డి, గాధసు భుమన్న, బొగ దేవాన్న, తుణికి అంజన్న, కొత్తాకొండ బాలన్న, సంపత్ రావు, కస్తూరి రాజు, పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరం

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని 23 వార్డ్ ఎస్కాని గుట్ట లో వార్డ్ కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులచే వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వార్డ్ ప్రజలకు డెంగ్యూ , మలేరియా, షుగర్ రక్తపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ ఇంటి ఆవరణలో నీళ్లు నిలువ లేకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించి రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రమ్య, సూపర్వైజర్ ధనంజయ్, భూషణ్, ఏఎన్ఎం నాగరాణి, బాలమణి, ఆశ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

# పెద్దపల్లి

బుధవారం 28 ఆగష్టు 2024




## వాన కాలం పంట నుండి రైతులకు 500/- రూపాయల బోనస్ ఇస్తాం

**- రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు త్వరలోనే జారీ చేస్తాం**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

వాన కాలం పంట నుండి రైతులకు 500/- రూపాయల బోనస్ ఇస్తామని, రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు త్వరలోనే జారీ చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలంలోని తుర్కలమద్దికుంట గ్రామంలో మంగళవారం పెద్దపల్లి నుండి తుర్కలమద్దికుంట అలాగే తుర్కల మద్దికుంట నుండి కాచాపూర్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం అలాగే ఆంజనేయ స్వామి ఆలయం నుండి మద్దికుంట పాఠశాల చౌరస్తా వరకు 1200 మీటర్ల సి.సి రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు మరియు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ ఎ.ఈ మరియు గ్రామస్తులతో కలిసి పనులను పర్యవేక్షించారు. తదుపరి గ్రామస్తులు ఎమ్మెల్యే ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం 33 ఫిట్ల రోడ్డు వెడల్పుతో పాటు రెండు పక్కల డ్రైనేజీ నిర్మాణం కోసం గ్రామస్తుల ఆలోచనతో ముందుకు పోవడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు.రోడ్డు వెడల్పు లో భాగంగా 4 నుండి 5 ఇండ్లు సంబందించిన సమస్య ఉంటే మా గ్రామ నాయకుల సహకారంతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి వారందరికీ నష్టం కాకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్తు



లందరి ముందు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఉన్న సమ్మక్క- సారళమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా హనుమాన్ విగ్రహం నుండి కెనాల్ ద్వారా మేరపల్లి, తెనుగుపల్లి వెళ్లే మార్గంలో రోడ్డు నిర్మాణం కోసం ప్రపోసల్ చేయడం జరిగి ందని దానితో పాటు రాబోయే సమ్మక్క సారళమ్మ జాతర వరకు సి.సి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. కాచపూర్ నుండి మదికుంట మార్గం మధ్యలో ఉన్న 2 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణం కోసం సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడినట్టు తెలిపారు. అలాగే ఎన్నికల సమయంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఇంటి ఇంటికి విజ్ఞన్న నినాదంతో మద్దికుంట గ్రామానికి వచ్చినప్పుడు గ్రామస్తులు రోడ్డు కావాలని అడగడంతో ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణం దసరా వరకు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఏక కాలంలో రైతు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వనిది అని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణమాఫీ ప్రకటించారని ఎన్నికల హామీకి కట్టుబడి ఉండి రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుందని ప్రతిపక్షాలు చేసే విమర్శలను రైతుల నమ్మకూడదని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్నిచోట్ల సాంకేతిక లోపాల వల్ల, మరికొన్ని చోట్ల బ్యాంకుల తప్పిదం వల్ల రైతులకు రుణమాఫీ అందలేదని వాటన్నిటిని సవరించి పూర్తిస్థాయిలో రుణమాఫీ అందజేస్తామని రైతులు నిరాశ చెందవద్దని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పాతాళ లోకంలో పడదేసిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు కొన్నిచోట్ల రైతుల ముసుగులో రుణమాఫీ ఆందోళనలు పాల్పడుతున్నారని వారికి రైతులే తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. రుణమాఫీ పై తోడు దొంగలైన కేటీఆర్, హరీష్ రావులు అబద్దాలతో పోటీపడి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు. అలాగే కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నల్ల చట్టాలను తీసుకు వచ్చి రైతుల ప్రాణాలను బలి తీసుకుందని విమర్శించారు. బిజెపి పార్టీ అధికారంలో ఉన్న ఏ ఒక్క రాష్ట్రంలో కూడా రుణమాఫీ చేయలేదని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**- నందగోపాలం ఆశీస్సులతో ప్రజల సుభిక్షంగా ఉండాలి - మాజీ ప్రజా ప్రతినిధులు సారయ్య గౌడ్, సంపత్ యాదవ్, లంక సదయ్య**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

శ్రీ మహావిష్ణువు దుష్ట శిక్షణ శిష్ట రక్షణ పరంపరలో భాగంగా ద్వాపర యుగములో దేవకి వసుదేవులకు ఎనిమిదో సంతానంగా జన్మించిన శ్రీకృష్ణుని ఆశీర్వాదంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీలు గోపగోని సారయ్య గౌడ్, నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్యలు అన్నారు. సోమవారం సాయంత్రం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోగల ఊశన్నపల్లి గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీలు గోపగోని సారయ్య గౌడ్, నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పి టిసి లంక సదయ్య లు హాజరై ఉట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువకులు చిన్నారులు ఉట్టి కార్య



క్రమాన్ని సంబరాల మధ్య జరుపుకున్నారు. గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ పూజా కార్యక్రమాలు చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ నామస్మరణతో పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సకల సౌభాగ్యాలు ప్రసాదించాలని కోరారు అన్ని విషయాల్లో మనకు స్ఫూర్తినిచ్చే శ్రీకృష్ణ తత్వాన్ని అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో విజయం సాధించవచ్చు అన్నారు. గంగారం గ్రామానికి చెందిన యూత్ సభ్యులు ఉట్టి కొట్టగా నిర్వాహకులు విజేతలకు 6,200 నగదు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం గ్రామంలో బాలే శివప్రసాద్-వసంత, నోముల కిరణ్-రేణుక దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కే రవి, ఉపాధ్యక్షులు జునుమాల మల్లయ్య, చెర్ల రవి, జనుమాల రాజ కొమురయ్య, చీర ఓదెలు, నోముల కిరణ్, ముస్కె అశోక్, నోముల శ్రీనివాస్, పెంట రాజమల్లు, మండల యాదవ సంఘం అధ్యక్షులు గాజన వేన సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మాజీ ఎంపీటీసీ కదురు మానస సతీష్,నాయకులు, కార్యకర్తలు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములను పరిరక్షించాలని వినతిపత్రం అందజేత

**సూర్య కమాన్‌పూర్:**

ప్రభుత్వ భూములను పరిరక్షించాలని మంగళవారం కమాన్పూర్ తాసిల్దార్ ఆరిఫోద్దీన్ కు బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కమాన్పూర్ మండల పరిధిలో గల అన్ని చెరువులు, కుంటలు, ఎస్ఆర్ఎస్పి కెనాల్ లు, పంట కాలువలు, ప్రభుత్వ భూములు పై అక్రమంగా, వాటిలో అక్రమ కట్టడాలపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, రాష్ట్రంలో హైడ్రా తరహాలో తక్షణమే చర్యలు చేపట్టి ప్రభుత్వ భూముల్లో చేపట్టిన అక్రమ



నిర్మాణాలను వెంటనే తొలగించి అట్టి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోగలరని అవసరమైతే ప్రభుత్వం లేని నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కుటుంబాలకు కేటా యించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్య క్షులు బొమ్మగాని అనిల్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు గ్రామ పంచాయతీ మాజీ కోఆప్షన్ పొన్నం నవీన్ కుమార్ నాయకులు ఎల్లబో యిన రామ్మూర్తి తోట రాజకుమార్ సాన సురేష్‌లతో పాటు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గుంతలు పూడ్చివేత

**- కృతజ్ఞతలు తెలిపిన వాహనదారులు, గ్రామస్తులు**

**సూర్య కాల్వశ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామం నుండి కిష్టంపేటకు వెళ్లే ప్రధాన రహ దారిపై భారీ గుంతలు ఏర్పడి ఆర్టీసీ వాహనాలతో పాటు, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు రహదారిపై వెళ్లే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని స్థానిక మాజీ ఎంపిటిసి పోచాల సదానందం ఎమ్మెల్యే విజయరమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ల దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన వారు ఆరు ట్రాక్టర్ల ద్వారా మట్టిని పంపగా గుంతల్లో పోసి కృష్ణవేణి సాగర్ బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో చదును చేశారు. రహదారిపై గుంతలను పూడ్చుడానికి సహకరించిన మాజీ ఎంపి టిసి పోశాల సదానందం కు ఎమ్మెల్యే విజయ రమణారావుకు మాజీ ఎంపీ పీ గోపగోని సారయ్య గౌడ్ లకు గ్రామస్తులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామిడి తిరుపతిరెడ్డి నాయ కులు ఉయ్యాల శ్రీధర్, తిప్పని సాగర్, సిరికొండ నరేష్, కేశవేణి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్‌లో డంపుయార్డ్ సమస్య పరిష్కరించాలి

**సూర్య కమాన్‌పూర్**



కమాన్ పూర్ మండల కేంద్రంలో డంపుయార్డ్ లేకపోవడం వల్ల చెత్త వేయడం పెద్ద సమస్యగా మారిందని వెంటనే ఈ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కమాన్ పూర్ మండల ప్రత్యేకధికారి దోమ ఆదిరెడ్డి సూచించారు. కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిడివో లలిత, కమాన్ పూర్ కార్యదర్శి తిరుపతి తో ప్రత్యేకంగా డంపుయార్డ్ సమస్య పై చర్చించారు. ఈ సందర్భంగా కమాన్ పూర్లో డంపుయార్డ్ ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రభుత్వ భూమి కలిగిన ప్రదేశాలు ఎక్కడెక్కడ ఉన్నాయి. ఆ ప్రదేశాలు అనుకూలంగా ఉన్నాయా లేవా అని ఎంపిడివో, కార్యదర్శిలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని 9 గ్రామ పంచాయతిల కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు, మంచినీటి సరఫరా తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పారిశుద్యం లోపించకుండా ప్రతి నిత్యం పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాన్ని కొనసాగించాలని సూచించారు. త్వరలో జిల్లా కలెక్టర్ కమాన్ పూర్ మండలంలో పర్యటించే అవకాశం ఉందని మండలంలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమ విధినిర్వాహన భాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని లేని యెడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

### ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలల

## పురస్కారం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ కొరకు ఆసక్తిగల బాల, బాలికలు తమ దరఖాస్తులను ఆగస్టు 31లోగా సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ మంగళవారం తెలిపారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తరపున ఇవ్వనున్న ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార జాతీయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2024-25 సంవత్సరానికి సంబంధించి అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు ఆగస్టు 31లోగా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.18 సంవత్సరాల లోపు బాల, బాలికలు ఆవిష్కరణ, సృజనాత్మక, సామాజిక సేవ పర్యావరణం, క్రీడలు, కళలు, సంస్కృతి సైన్స్ టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి, అర్హత గలవారు ఆగస్టు 31 లోపు ఆన్ లైన్ http://awards.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కోన్నారు.

## ఉచితంగా కూరగాయల పంపిణీ చేసి నిరసన

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి కూరగాయల మార్కెట్లో హెూల్సేల్ వ్యాపారులు కిలో, అర కిలో కూరగాయలు విక్రయించ డంతో, తమకు ఉపాధి లేకుండా పోతుందని రిటైల్ వ్యాపారులు ఉచితంగా కూరగాయలు పంపిణీచేసి, నిరసనవ్యక్తంచేశారు.

# బీఆర్ఎస్, బిజెపి కుమ్మక్కుతోనే కవితకు బెయిల్

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీఆర్ఎస్ కేంద్రంలోని బిజెపి పెద్దలతో కుమ్మక్కు కావడం వల్లే ఢిల్లీ లిక్కర్ కేసులో తిహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. మంగళవారం మీడియాకు వెలిచాల రాజేందర్ రావు ఒక ప్రకటన విడుదల చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు కలిసి బిజెపి పెద్దలతో కుమ్మక్కయ్యారని, దీంతో 163 రోజుల పాటు తీహార్ జైల్లో ఉన్న కవితకు బెయిల్ మంజూరు అయిందని మండిపడ్డారు. తరచూ కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీ వెళ్తూ ప్రధానమంత్రి మోడీ హెూం శాఖ మంత్రి అమిత్ షా, బిజెపి పెద్దలను కలుస్తూ కాళ్ళ వేళ్ళపై పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ ను బిజెపికి తాకట్టు పెట్టారని, ఈ విషయము ప్రజలందరికీ అర్థమైందని పేర్కొన్నారు.



మొన్నటి వరకు బిజెపి బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని చూశారని ధ్వజమెత్తారు. ఈ వ్యూహరచన అమలు కాలేదని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు అయ్యి బిజెపికి బిఆర్ఎస్ దాసోహం అయిందని, అందుకే వారి ఓట్లన్నీ బిజెపికి వేయించారని, కవితకు బెయిల్ కోసమే ఇలా చేశారని ఆరోపించారు. హరీశ్, కేటిఆర్‌లు ఢిల్లీలో బీజేపీ నేతల చుట్టూ తిరుగుతూ ఆపద మొక్కులు మొక్కారనీ పేర్కొన్నారు. బిజెపి నేతల ఇండ్ల చుట్టూ తిరిగి కాళ్ళ మీద పడి కవితకు బెయిల్ తెచ్చుకున్నారనీ, బీఆర్ఎస్‌ను ఢిల్లీ పెద్దల వద్ద తాకట్టు పెట్టారని తెలిపారు. ఈ విషయాలన్నింటినీ తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలని, బీజేపీ, బిఆర్ఎస్‌లు కుమ్మక్కు రాజకీయాలు బయట పడ్డాయని విమర్శించారు. ప్రజలు బీఆర్ఎస్, బిజెపి ట్రాప్‌లో పడకుండా ఉండాలని సూచించారు. బీజేపీలో బిఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలు అవుతుందనీ, ఇంకా బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఒక్కటే మిగిలిందనీ పేర్కొన్నారు. ప్రజలు వీటన్నిటిని గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆ రెండు పార్టీల వలలో చిక్కుకోవద్దని వెలిచాల రాజేందర్ రావు సూచించారు.

## కల్వల ప్రాజెక్టు మరమ్మత్తులు పూర్తి చేసే భాధ్యత కాంగ్రెస్ పార్టీది

**- ఆందోళన వద్దు - ఆదుకునే బాధ్యత నాది**

**- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్**

**సూర్య, వీణవంక**



కల్వల ప్రాజక్టు కింద ఉన్న రైతులకు న్యాయం జరిగేలా త్వరలోనే నిర్మాణ పనులు జరిగేలా చూస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ కోణంలో కాకుండా రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టు పరంగా మరమ్మత్తు పనులు పూర్తి చేస్తామని, రైతుల విషయంలో రాజకీయం చేయవద్దని అన్నారు. భారీ వర్షాలకు, వరదలకు ప్రాజెక్టు డ్యామేజ్ అయినప్పుడు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వం వారు అప్పుడే మరమ్మత్తులు చేపట్టి ఉంటే ఇప్పటికీ కల్వల ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు రైతులకు ఉపయోగపడేదని అన్నారు. ప్రాజెక్టు కింద రైతులు, ఇతర జీవనవిధానం పై ఆధారపడి బ్రతికే వారు ఎవరు అధైర్యపడొద్దని సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రాజెక్టు సందర్శించి, మరమ్మత్తు పనులు పూర్తి చేస్తానని అన్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో ప్రాజెక్ట్ సందర్శించి పూర్తి వివరాలు అధికారుల ద్వారా అంచనా వేసి మరమ్మత్తు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన దీక్షను విజయవంతం చేయాలి

**సూర్య కరీంనగర్ టౌన్**

తమను రెగ్యులరైజ్ చేయాలని, అప్పటివరకు బేసిక్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన దీక్షలు విజయవంతం చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం (జేఏసీ) జిల్లా అధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి దుర్గం శ్రీనివాస్ తెలిపారు. గతేడాది సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్న సందర్భంలో పిసిసి అధ్యక్షులు హెూదాలో హాజరైన రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లో రెగ్యులరైజ్ చేస్తామని, మినిమం టైం స్కేల్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం వచ్చిన 9 నెలలు ముఖ్యమంత్రిని మంత్రులను పలుసార్లు కలిసిన తమ సమస్యలను పరిష్కరించగా పోవడంతో నిరసన దీక్షలు చేపడుతున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ కు డాక్టరేట్ ప్రధానం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల కేంద్రంలోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లోని కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ కంకణాల శ్రీధర్ రెడ్డికి డాక్టరేట్ ప్రధానం చేశారు .” డిజైన్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ క్వశ్చన్ అండ్ ఆన్సరింగ్ సిస్టం యూజింగ్ డీప్ లర్నింగ్ టెక్నిక్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ “అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను గ్లోకల్ యూనివర్సిటీ ,ఉత్తరప్రదేశ్ నుంచి డాక్టరేట్ అందించినట్టు కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోకల్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ కంప్యూటర్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అమిత్ సింగ్ల పర్యవేక్షణలో ఈ పరిశోధన చేసినట్లు తెలిపారు .ఈ సందర్భంగా వాగేశ్వరి కళాశాల అధ్యాపకుడు శ్రీధర్ రెడ్డిని కళాశాల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి ,డైరెక్టర్ వినోద్ ,ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్, కంప్యూటర్ సైన్స్ విభాగధిపతి డాక్టర్ ఎన్ చంద్రమౌళి వివిధ విభాగతిపతులు , అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏకకాలం లో రుణ మాఫీ హామీ ఏమైంది...?

**సూర్య తిమ్మాపూర్**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అర్హులైన రైతులందరికి ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.తిమ్మాపూర్ మండలంలో మంగళవారం సభ్యత్వ నమోదు-2024 కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతీ బూత్ లో 200 పైగా సభ్యత్వాలను చేసి పార్టీ ని బలోపేతం చేసేలా కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు. ఎక్కువ మొత్తంలో సభ్యత్వం చేసి త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపూరిత పాలన ను ప్రజలకు తెలపాలని అన్నారు రెండు లక్షల రుణమాఫీ విషయం లో అనవసరమైన నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు.లక్ష రుణమాఫీ చేసి సంబరాలు చేసుకొని ఆర్భాటం చేసుకుంటున్నారని ఎద్దేవా చేసారు.చిత్తశుద్ధి ఉంటే షరతులు లేకుండా రెండు లక్షల రుణ మాఫీ చేసి రైతులకిచ్చిన హామీని నిలబెటుకోవాలని సవాల్ విసిరారు.తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేయకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతి పడుతుందని అన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులను గ్రామాల్లోకి వచ్చినపుడు నిలదీయాలని పిలుపునిచ్చారు.బీజేపీ ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,సభ్యత్వ మండల ప్రముఖ్ ఎడ్ల జోగిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్,సభ్యత్వ సహా ప్రముఖ్ గడ్డం అరుణ్,ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, డ్రగ్స్ పై పోలీసుల అవగాహన

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడకం దుష్ఫలితాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఇందులో పాల్గొన్న హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. మంచి అలవాట్లను కొనసాగిస్తూ బంగారు భవిష్యత్తు కోసం మంచి పునాది వేసుకోవాలని అన్నారు. డ్రగ్స్ గురించి వివరిస్తూ డ్రగ్స్ వాడకం మొదట బాగానే ఉంటుందని, రాను రాను బానిసలుగా మారి తమ జీవితాలతో పాటు కుటుంబాలను నాశనం చేసుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ప్రాంత ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న వారేనని, విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు అందరికీ సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల సొమ్ము నేరుగా లబ్ధిదారుల అకౌంట్‌లో జమవుతుందని, అది గమనించి సైబర్ నేరగాళ్లు మాయమాటలతో వాటిని కొల్లగొడుతున్నారని, ఈ మోసాల నుండి తల్లిదండ్రులను రక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల పైనే ఉన్నదని ఏసీపీ శ్రీనివాస్ జీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి, ఎస్ఐ వివేక్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు, చాణక్య కళాశాల డైరెక్టర్ రవీందర్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**-కోరుట్ల ఎస్సై సంగమల్ల శ్రీకాంత్**

**సూర్య -కోరుట్ల**



శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుట్ల ఎస్సై సంగమల్ల శ్రీకాంత్ కోరారు. ఎస్ఐ శ్రీకాంత్ బదిలీపై కోరుట్ల వచ్చి విధులు నిర్వహిస్తున్న సందర్భంగా మంగళవారం పట్టణంలోని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎస్సైని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించి మిఠాయిని తినిపించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పట్టణంతో పాటు మండలాలలోని ఆయా గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యక్రమాలు జరిగితే వెంటనే సమాచారం అందించాలని, అటువంటి వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. యువత చదువుపై దృష్టి పెట్టాలని కోరారు .ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి, కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బద్ది మురళి, గంధం గంగాధర్ ,మాజీ కౌన్సిలర్ నన్నపనేని రాజు, ఉయ్యాల నరసయ్య, ఉయ్యాల శోభన్, పసుల కృష్ణ ప్రసాద్, భూపెల్లి నగేష్, సామల వేణుగోపాల్, మేకల మహేష్, పొట్టసురేందర్, పసుల చిన్నయ్య, పసుల విక్రం పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం పట్ల సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడం పట్ల మంగళవారం హుజురాబాద్ పట్టణంలో టిఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాకాయలు కాల్చి మిఠాయిలు తినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు టిఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ను ఎదుర్కోలేక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కక్షపూరితంగా ఎమ్మెల్సీ కవితను మద్యం కేసులో అరెస్టు చేసిందని అన్నారు. కేవలం కేసిఆర్ ను అధికారంలో నుండి దించడానికి, రెండు జాతీయ పార్టీలకు అడ్డంకిగా ఉండకుండా ఉండేందుకు కవితను బలిపశువుగా వారు వాడుకున్నారని అన్నారు. కవిత అరెస్టు అయినప్పటి నుండి కేసు కేవలం కుట్రపూరితంగా రాజకీయ కక్షలతో ఏర్పాటు చేసిన కేసు అని కవిత ఇతరులు చెప్పారని అన్నారు. సుప్రీంకోర్టు సైతం సిబిఐ, ఈడీల తీరును తప్పు పట్టిందని, ప్రజలందరూ దీనిని గమనించారని అన్నారు. ఆలస్యమైన న్యాయం గెలిచిందని, ఎమ్మెల్సీ కవిత కడిగిన ముత్యంలా బయటికి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, అపరాధ ముత్యం రాజు, ముక్క రమేష్, కేశిరెడ్డి లావణ్య, మారేపల్లి సుశీల, చింత శ్రీనివాస్, ఐలయ్య, ఒంటెల రాజిరెడ్డి, బత్తుల సమ్మయ్య, కొయ్యడ కమలాకర్ గౌడ్, ఎండి. ఇమ్రాన్, కొండ్ర నరేష్, పంజాల శ్రీధర్, దిల్ శ్రీనివాస్, సారయ్య, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## మహిళలకు క్యాన్సర్ పై అవగాహన

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మహిళలకు



క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎన్సీడి జిల్లా అధికారి అర్చన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో 30 సంవత్సరాలు పైబడిన మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మహిళలు క్యాన్సర్ బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. క్యాన్సర్ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని డాక్టర్ అనిల్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ గంగజమున, సూపర్వైజర్ మజీద్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రావణి, ఏఎన్ఎం శారద తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎంపి ఈటల పరామర్శ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని అహల్య నగర్ కు చెందిన కనకాచారి సతీమణి అనారోగ్యంతో మృతి చెందడం తో మంగళవారం రాత్రి మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ కనకాచారిని సందర్శించి పరామర్శించారు. ఆమె మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 28 ఆగష్టు 2024



# అంగన్వాడీ ఉద్యోగులకు అన్యాయం చేస్తున్న మంత్రి సీతక్క

**- అంగన్వాడీ టీచర్లు , హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తగ్గించి ఇచ్చే నిర్ణయాన్ని మానుకోవాలి**

**- సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

అంగన్వాడీ హెల్పర్లు టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తగ్గించి ఇచ్చే ఆలోచన మానుకోవాలని సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం లోని గర్భిణీలు , బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ, చిన్నపిల్లలకు విద్య బోధన అందిస్తూ ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి గత 40 సంవత్సరాలుగా అనేక సేవలు అందిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు ప్రభుత్వ నిర్ణయం శాపంగా పరిణమించింది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం 65 సంవత్సరాలు నిండిన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను జూలై - 1 నుండి విధులకు హాజరు కావద్దని గతంలో సర్కు లర్ జారీ చేయడం జరిగిందని కోడం రమణ తెలిపారు. రిటైర్మెంట్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించి గత ప్రభుత్వంలో 24 రోజుల సమ్మె సందర్భంగా అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం టీచర్ కు 2 లక్షలు , హెల్పర్ కు 1 లక్ష రూపాయలు చెల్లించాల్సి ఉందని ఆయన వెల్లడించారు. కానీ ప్రభుత్వం పాత జీవో నెంబర్ 10 ప్రకారమే అంగన్వాడీ టీచర్‌కు 1 లక్ష రూపాయలు హెల్పర్‌కు 50 వేల రూపాయలు ఇస్తామని సర్క్యులర్ లో పేర్కొనడంతో సి ఐ టి యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపట్టి, వేలాదిమంది అంగన్వాడి ఉద్యోగులతో చలో హైదరాబాద్, ఐసిడిఎస్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం చేపట్టినట్టు వెల్లడించారు.ఈ సందర్భంగా కమిషనర్ అంగన్వాడి ఉద్యోగులకు సంబంధించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 2 లక్షలు, హెల్పర్‌లకు 1 లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కూడా అసెంబ్లీ సాక్షిగా, ఇతర అనేక సంద ర్భాల్లో ప్రభుత్వ సమావేశాల్లో కూడా బహిరం గంగా హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం అంగన్వాడీలకు అన్యాయం చేసే విధం గా అధికారులు కొన్ని జిల్లాలలో టీచర్లకు 1 లక్ష రూపాయలు, హెల్పర్ కు 50 వేల రూపాయలు మాత్రమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ డబ్బులను అకౌంట్లలో జమ చేయడం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కోడం రమణ తెలిపారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే మానుకొని అంగన్వాడి ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 2 లక్షలు, హెల్పర్‌లకు 1 లక్ష రూపాయలు అందించాలని కోరారు. లేకుంటే సిఐటియు అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని కోడం రమణ హెచ్చరించారు.



## లైంగిక వేదింపులు,పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని గురుకుల డిగ్రీ కళాశాల, నేరెళ్ళ గురుకుల పాఠశాలవిద్యార్థినిలకు లైంగిక నేరాలు,పోక్సో చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి ఎస్సై డి.సుధాకర్,మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా హాజరై మాట్లాడుతూ, మహిళలపై ఎలాంటి నేరాలు జరిగినా పోలీస్ శాఖ తక్షణమే స్పందిస్తుందని,అలాగే బాల బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన ఉన్నట్లయితే లైంగిక నేరాలను పోలీసుల దృష్టికి తీసుకురావడం జరుగుతుందని,ఆ ఉద్దే శ్యంతో జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహా జన్ సూచనలతో ఈరోజు రెండు తంగళ్ళపల్లి డిగ్రీ కళాశాల,నేరెళ్ల పాఠశాలలలో ఈ కార్యక్రమం నిర్వహిం చినట్టు ఆయన తెలిపారు. బాలికలపై లైంగిక నేరాల నివారణ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లైంగిక నేరాలు జరిగినట్లయితే వెంటనే కుటుంబ సభ్యులకి గాని గురువులకు గాని తెలియజేయాలని, తద్వారా బాలికలపై జరిగే నేరాలను నివారించే అవకా శం ఉంటుంది అని ఆయన అన్నారు. చిన్నచిన్న నేరాలను అరికట్టి నప్పుడే పెద్ద పెద్ద నేరాలు నివారించబ డుతాయని ఆయన అన్నారు.అందుకనే ప్రాథమిక స్థాయిలోనే నేరాల గురించి రిపోర్ట్ చేయాలని,బాధిత బాల బాలికలతో పోలీసులు ఫ్రెండ్లీగా ఉంటారని,లైంగిక నేరాలకు సంబందించిన సమాచారం అందించిన వారి వివరాలు ఎవరికి తెలుప కుండా, బాధితురాలి యొక్క వివరాలు ఎవరు కూడా చెప్పకుండా ఉంటారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్ర మంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుస్మిత, తంగ ళ్ళపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ కె రజని, నేరేళ్ల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, షిటీం ఏఎస్సై ప్రమీల,పోలీస్ సిబ్బంది సంపత్, ప్రశాంత్, రాజు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



నర్సింగాపూర్ పాఠశాలలో
## ఎస్ జి ఎఫ్ మండల ఆటల పోటీలు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం నర్సింగాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 30-8 -2024 నుండి 31- 8 -2024 రెండు రోజులు ఎస్ జిఎఫ్ మండల ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు తెలిపారు. 30-8 -2024 రోజున బాలికలకు 31 -8 -2024 రోజున బాలురకు కబడ్డీ కోకో వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో పాల్గొన తలచిన క్రీడాకారులు 14 సంవత్సరాల నుండి 17 సంవత్సరాల లోపు వారు మాత్రమే అర్హులు అని తెలిపారు.

## నిరుపేదలకు ఆసరా సీఎంసహాయనిధి

**సూర్య కోనరావుపేట**



నిరుపేదలకు ఆసరా సీఎం సహాయనిధి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన సోమిశెట్టి దేవయ్యకు 60 వేలు, కచ్చకాయల హరీష్ కు 60 వేలు విలువైన చెక్కులు సిఎం సహాయ నిధి మంజూరు కాగా స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు శనివారం ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు ఆసరాగా ఉంటుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కచ్చకాయల ఎల్లయ్య గ్రామ అధ్యక్షులు నిరటి సంజీవ్, మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి ,బుర్ర రమేష్ గౌడ్, దేవయ్య ,ప్రభాకర్ రెడ్డి బాలరాజు, సురేష్ ,మహేష్, శ్రీనివాస్, రమేష్, కనకయ్య ,కిషన్, దావీదు ,వంగపల్లి శోభన్, భాస్కర్, బాబు, రాజయ్య, చెన్నయ్య, రాజయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**సూర్య ఎల్లారెడ్డి పేట**



అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని టియు డబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తహసీల్దార్ బోయిని రామచంద్రం కు వినతి పత్రం అందజేశారు. ఏళ్ల నుంచి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి తమకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల సమస్యలను గుర్తించి న్యాయం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట జర్నలిస్టులు ఎండి.మజీద్, ఎదురుగట్ల ముత్తయ్య, బండారి బాల్ రెడ్డి, సయ్యద్ షరీఫ్, కొండ్లేపు జగదీష్, కట్టెల బాబు,రమేష్ , చింతకింది శ్రీ నివాస్, మోహిజ్ తదితరులు పాల్గొన్నారు.

## రుణ మాఫీ కాని రైతుల కుటుంబ వివరాలు సేకరణ

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి రుణమాఫీమండలం అనంతపల్లి మల్కాపూర్ గ్రామాలలో బుధవారం రోజు రేషన్ కార్డు లేక రుణ మాఫీ కాని రైతుల, కుటుంబ వివరాలు నమోదు చేయడానికి ఉదయం 9.30 గంటలకు మండల వ్యవసాయ అధికారి ప్రణీత, వ్యవసాయ విస్తరణ అధికారులు ఉదయం అనంతపల్లి కు మధ్యాహ్నం మల్కాపూర్ రైతుల కుటుంబ వివరాలు తీసుకుంటారని ప్రకటన ద్వారా తెలిపారు.

వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు
## స్పష్టమైన ప్రకటన చేయాలి

**-చేనేత పవర్లూమ్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**




సిరిసిల్ల పట్టణంలోని పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణ కోసం చేపట్టే చర్యలపై స్పష్టమైన ప్రకటన చేయాలని చేనేత పవర్లూమ్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి డిమాండ్ చేశారు. మంగళ వారం సిరిసిల్ల పట్టణంలోని కార్మిక భవనంలో ఆయన మాట్లాడుతూ మూడు నెలల క్రితం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం జేఏసీ గా ఏర్పడి ఆందోళనలు చేస్తున్న తరుణంలో సమస్య పరిష్కారానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు హామీ ఇచ్చిన విషయాన్ని పంతం రవి గుర్తు చేశారు. అనంతరం మరోసారి పవర్లూమ్ పరిశ్రమకు 50 శాతం విద్యుత్ సబ్సిడీపై, బతుకమ్మ చీరల బకాయిల విడుదల పై జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టగా విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని,బతుకమ్మ చీరల బకా యిలు విడుదల చేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు జిల్లా కలెక్టర్ కూడా హామీ ఇచ్చారని పంతం రవి వెల్లడించారు. అయితే ప్రభు త్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా ఇప్పటివరకు నెరవేరలేదని,వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు వెంటనే స్పష్టమైన కార్యాచరణ ప్రకటిం చాలని ఆయన డిమాండ్ చేశారు. సిరిసిల్ల పవర్ లూమ్ పరిశ్రమలను నమ్ముకొని 30 వేల కుటుంబాలు జీవిస్తున్నాయని,వీరందరి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సంక్షోభ నివారణకు చర్యలు చేపట్టాలని పంతం రవి కోరారు. పవర్లూమ్ సమస్యపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించకుంటే మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటనలో నిరసన వ్యక్తం చేస్తామని పంతం రవి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధ్య వేణు, కొంక విజయ్ పాల్గొన్నారు.

## మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు

**సూర్య బోయినపల్లి**



భారతీయ జనతా పార్టీ బోయినపల్లి, మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి బూతులో కనీసం 200 మందిని సభ్యత్వాలు చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి చొ ప్పదండి నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అమీరిశెట్టి గంగయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్,బిజెపి మండల ఉపాధ్యక్షులు పాలోజి రాజేంద్రప్రసాద్, మెరుపుల గంగాధర్ గౌడ్,మారం ఉపేందర్, బోగోజి గంగాధర్ చారి,మండల కార్యదర్శి బోటుకు తిరుపతి,సీనియర్ నాయకులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, ఇల్లెందుల బాలయ్య,అన్నేమల్ల మోహన్ బాబు, చెన్నడి రాజిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు కోనకటి హరీష్,భూత్ అధ్యక్షులు ఎడపెల్లి చంద్రయ్య, గైశెట్టి ప్రశాంత్,గొట్ల ఐలయ్య, బోయిని ప్రసాద్, సవనపెల్లి మధు,మోటి నిఖిల్,తడుక రామానుజం,బ్రమ్మ ప్రసాద్,రాచర్ల రాజేశం,సూదుల సాయి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏఈఓ కు ఘన సన్మానం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా నర్మాల గ్రామ రైతులు రైతు వేదికలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఏఈఓ6 సంవత్సరాలలో రైతులకు చేసిన సేవలనువారు కొనియాడారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరగంటి నర్సింలు రాగుల మహేందర్ లచ్చయ్య మల్లయ్య నాగయ్య గోపాల్ ఎడబోయిన రాజు గుండెల్లి రాజు చంద్రం ఆంజనేయులు రత్నాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### అమెరికా పర్యటనను పూర్తిగా

# మున్సిపల్ చట్టం ప్రకారం గానే నిర్ణయించుకున్నాను

## - మేయర్ సునీల్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వ్యక్తిగత పర్యటన నిమిత్తమై రెండు వారాల పాటు (14 రోజులు) అమెరిక కు వెల్తున్నానని గౌరవ పాలకవర్గ సభ్యులకు, నగరపాలక సంస్థ కమీషనర్ కు, పత్రిక విలేకరులకు సమాచారం ఇచ్చి అమెరికా పర్యటనకు వెల్లడం జరిగింది అని మేయర్ సునీల్ రావు అన్నారు.మంగళవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నా అమెరికా పర్యటనను పూర్తిగా మున్సిపల్ చట్టం ప్రకారంగానే నా పర్యటన షెడ్యుల్ ను రెండు వారాలకు రూపొందించుకొవడం జరిగింది. అయినప్పటికీ కూడ బీఆర్ఎస్ పార్టీలో బాధ్యత గల నగర శాఖ అధ్యక్షులుగా వ్యవహరిస్తూ... వారి సతీమణి డిప్యూటీ మేయర్ గా జోడు పదవుల్లో ఉండి కూడ పదవి మీద వ్యామోహం, కాంక్షతో ఇంచార్జ్ మేయర్ పదవి బాధ్యతలు ఇవ్వలేదని నా పర్యటన మీద స్వార్థంతో బిసి మహిళ అని బాధ్యతలు ఇవ్వలేదని నా పై చేసిన ఆరోపణనలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని అన్నారు. మేయర్ గా నాలుగు సంవత్సరాల ఏడు నెలల కాలంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులందరిని కలుపుకొని... ఏకతాటి పై ఉంచి అధికాలను సమన్వయ పరుచుకొని శాసన సభ్యులు గంగుల కమలాకర్ , మాజీ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్ సహకారం తోటి రాష్ట్ర ప్రభుత్వం సహకారం తో నగరాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష తో ముందుండి పని చేయడం జరిగింది అని అన్నారు. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ద్యేయంతో పని చేసి మేము మా పాలకవర్గం పూర్తి స్థాయిలో సఫలీకృతం అయ్యాము. ఈవిధంగా మా కార్యక్రమాలు కొనసాగుతుంటే పదవి కాంక్షతోటి మున్సిపల్ చట్టంలో అవకాశం లేకపోయినా కూడ చల్ల హరిశంకర్, వారి సతీమణి డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ నా మీద ఆరోపణలు చేయడం రాజకీయ దిగజారుతనానికి నిదర్శనం అని అన్నారు. 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏనాడు



మేము పదవుల వెనుక పరుగెత్త లేదు. ప్రజల మధ్య ఉండి పనిచేసి.... ప్రజల చేత ఎన్నుకోబడ్డ వ్యక్తిని. మేము నమ్ముకున్న పార్టీకి మమ్ము నమ్మిన పార్టీకి నిజాయితీగా న్యాయబద్దంగా పని చేశాం. ఏ రోజు కూడ మీ లాగా పార్టీలకు వెన్నుపోటు పొడిచే కార్యక్రమాలు చేపట్టలేదు. పార్టీని కాపాడుకుంటూ ప్రజల మధ్య ఉండి పని చేస్తూ.... అభివృద్ధి పనులు ఒక వైపు పార్టీ కార్యక్రమాలు మరో వైపు అందరిని కలుపుకొని పనిచేయడం జరిగింది. ఏ ఎన్నికలు వచ్చినా పూర్తి స్థాయిలో అందులో లీనమై పని చేసిన వ్యక్తిని అని అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికలో గంగుల కమలాకర్ విజయానికి, ఎంపీ ఎన్నికల్లో వినోద్ కుమార్ విజయానికి మనస్పూర్తిగా పని చేసిన వాల్లం మేము. ఆ నమ్మకంతోనే పార్టీ రాష్ట్రం లో చాలా చోట్ల జరిగిన ఎన్నికల్లో మాకు బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఇది మాకు రాజకీయంగా ఉన్న రికార్డు. అంతే కానీ మీ లాగా రాజకీయ దిగజారుడు తనంతో మీరు పార్టీ నగర అధ్యక్షునిగా ఉండి, మీ సతీమణి డిప్యూటీ మేయర్ పదవిలో ఉండి జోడు పదవులతో ఇంకా కూడ పదవి లాలస తగ్గకపోవడం అనేది చాలా శోచనీయం అని అన్నారు.మీరు పదవి కాంక్షతో వారం పది రోజుల కోసం ఇంచార్జ్ మేయర్ బాధ్యతలు అప్పగించలేదనే దిగజారుడు ఆలోచన ఉందో దాన్ని ప్రజలంతా గమనిస్తున్నారు. అవినీతికి ఏ మాత్రం ఆస్కారం ఉండకూడదనే ద్యేయంతో పనిచేసిన మనస్తత్వం మాది. గతంలో నీనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్తలోనే ఎవరో కొంత మంది ఆరోపణలు చేస్తే స్వయంగా పత్రిక ముఖంగా అవినీతి జరిగితే అలాంటి బాధ్యుల పై చర్యలు తీస్కోవాలని ప్రకటించడం జరిగింది. అంత దమ్ము ధైర్యం ఉన్న వ్యక్తిత్వం మాది. పదవులు మాకు కొత్త కాదు గతంలో కూడ చాలా పదవులు చేశాం..... ఏ పదవిలో పని చేసినా ఆ పదవికి తగిన న్యాయం చేశాం అని అన్నారు. కానీ ఎక్కడ స్వలాభం కోసం మీలాగా రాజకీయ దిగజారుడు పనులు చేయలేదు. పదవుల కోసం కులాలను, మతాలను అడ్డం పెట్టుకొని ఎప్పుడు రాజకీయం చేయలేదు. నేను కూడ పార్టీ అధిష్టానంను, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ని, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ని కోరుతున్నా.... సొంత పార్టీకి సంబంధించిన మేయర్ అయిన నా పై పార్టీ కి చెందిన నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, పార్టీ కి చెందిన డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ ఈ విధంగా దిగజారుడు ఆరోపణలు చేస్తూ... పదవి కాంక్షతో పత్రిక సమావేశం పెట్టి విమర్శలు చేస్తూ... పార్టీ పరువును ప్రజల్లో చులకన చేసినందుకు వీరిద్దరి పై తగిన చర్యలు తీస్కోవాలని డిమాండ్ చేస్తున్నాను అని అన్నారు. ఒక ఇంటికి రెండు పదవులు ఉండి కూడ ఇంకా పదవి కాంక్షను కోరుకోవడం ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారు. గత నాలుగున్నర సంవత్సరాల ఏడు నెలల కాలంలో పార్టీ అప్పగించిన పనులు తప్పా ఏ ఒక్క రోజు కూడ కరీంనగర్ నగరాన్ని విడిచి వెల్లిన దాఖలాలు లేవు. ఇలాంటి నిబద్దతో పని చేశాం కాబట్టే... నగరంలో అభివృద్ధి అనేది కల్లకు కనబడింది. ఇలాంటి ఆరోపణలు నా పై చేయడం సరికాదు అని అన్నారు.

# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల పెంపుకు పటిష్ట కార్యాచరణ

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం పెంపుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు, మండల విద్యాధికారులకు నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం,హిందీ వంటి భాషలు, గణితం లోని ప్రాథమిక సామర్థ్యాలు అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా భాషలలో రాయడం చదవడం లెక్కలు చేయడం ఇలాంటి కనీస సామర్థ్యాలు వారి తరగతి అనుకూలంగా చేకూరాలని, వీటి కోసం ప్రతి మండలం నుంచి నలుగురు ఉపాధ్యాయులను రిసోర్స్ పర్సన్ గా ఎంపిక చేసి శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి పాఠశాలలో బహుళ తరగతి బహుళ స్థాయి విద్య బోధనను ఉపాధ్యాయులు అలవర్చుకోవాలని, పాఠశాలల్లోనే పాఠ్యాంశాలను ప్రణాళిక ప్రకారం విద్య బోధన చేస్తూ విద్యార్థులలో చదువుపై ఆసక్తి కలిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 30, 31 వ తేదీలలో నిర్వహించే కాంప్లెక్స్ శిక్షణ సమావేశాల్లో ఉపాధ్యాయులకు విద్యా ప్రమాణాల పెంపు కోసం పాటించాల్సిన విధివిధానాలపై అవసరమైన శిక్షణ అందించాలని, ప్రతి నెల కాంప్లెక్స్ వారీగా పురోగతిని సమీక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ద వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్న తిమ్మాపూర్ పోలీసులు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట సమీపంలో సోమవారం రాత్రి డీసీఎం వ్యాన్లు లో అక్రమంగా కబేలాలకు తరలిస్తున్న 47 గోవులను పోలీసులు చాకచక్యంగా పోలీసులు పట్టుకున్నారు. ఇందులో దాదాపు పది ఆవులు మరణించగా,మరో 15 ఆవులు తీవ్ర అస్వస్థతకు గురి అయ్యి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి.వీటిని వెంటనే స్థానిక గోశాలకు తరలించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న గోవులకు పశువుల వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించి కాపాడగలిగారు. మరో 10 ఆవులు తీవ్ర అస్వస్థతకు గురి అయ్యి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నవి. ఘటన స్థలాన్ని పరిశీలించిన గోరక్ష సభ్యులు వెంటనే స్పందించి ఆవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా గో సంరక్షక్ ప్రముఖ్ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో ట్రక్కులో అధిక సంఖ్యలో ఆవులను బంధించి తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి నిత్యం కొన్ని వందల ఆవులు, పశువులు తెలంగాణ లోని వివిధ జిల్లాల నుండి హైదరాబాదుతో పాటు ఇతర రాష్ట్రా లకు యదేచ్చగా తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోరక్ష చట్టం ప్రకారం ప్రభుత్యం, పోలీస్ యంత్రాంగం పశువుల అక్రమ తరలింపు పై ప్రత్యేక దృష్టి పెట్టి ఆవులను పశువులను ఎంతైనా కాపాడ వలసిన అవసరం ఉందని అన్నారు. అన్ని జిల్లాల పోలీసు అధికారులు గోరక్షణకై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గోసంత తిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. గోవులను రక్షించిన పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళ కిడ్నాప్ కేసులో మాజీ నక్సలైట్ దంపతుల అరెస్ట్

## - నిందితులపై రాజన్న సిరిసిల్ల,కామారెడ్డి ,జగిత్యాల,నిజామాబాద్, జిల్లాలో లో పలు కేసులు.

## - మరో ముగ్గురిపై కేసు నమోదు,రిమాండ్ కి తరలింపు - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మహిళను కిడ్నాప్ చేసిన కేసులో మాజీ నక్సలైట్ దంపతులతో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నిందితుల వివరాలు వెల్లడించారు. రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన మున్నూరు కాపు యువతి జక్కు ధరణి బోయినపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ యువకుడు కమ టం కృష్ణవంశీ ప్రేమించుకొని 2022 సంవత్సరంలో పెళ్లి చేసుకున్నారని ఎస్పీ తెలిపారు. ఈ పెళ్లి ఇష్టం లేని యువతి కుటుంబ సభ్యులు ప్రస్తుతం కామారెడ్డి లో ఉంటున్న గొట్టే పద్మ మనోహర్, గొట్టే మనోహర్ అనే మాజీ నక్సలైట్ దంపతులను కలిసి ఎలాగైనా తమ బిడ్డను తిరిగి తీసుకురావాలని ఒప్పందం చేసుకున్నారని ఎస్పీ వివరించారు. ఈ ఒప్పందం మేరకు యువతీ ధరణి అమ్మ లక్ష్మీ ,అన్న రాజశేఖర్ లు మాజీ నక్సలైట్ దంపతులకు 5 లక్షల రూపాయలను అప్పగించారన్నారు. దరణిని కిడ్నప్ చేయడానికి ఒక సంవత్సరం నుండి ప్రణాళిక వేసుకొని ధరణి అమ్మ,అన్నలతో పాటు మర్రి గడ్డ గ్రామానికి చెందిన కత్తి రాము, వేములవాడ గ్రామానికి చెందిన ఎక్కలదేవి బాలకిషన్, టిల్లు జగదీష్ ల సహాయంతో ఒక పథకం వేశారని ఎస్పీ



తెలిపారు. ఈనెల 22న ఒక ఎర్టిగా కారు కిరాయి తీసుకొని అత్తగారి ఇంట్లో ధరణి ని కిడ్నాప్ చేయడానికి ప్రయత్నం చేయగా ధరణి ఆడపడుచు అడ్డుకోవడంతో ఆమెపై పెప్పర్ స్ప్రే చల్లి ధరణిని కిడ్నాప్ చేశారని ఎస్పీ వివరించారు. యువతిని కామారెడ్డి మీదుగా నిజామాబాద్ జిల్లాలోని చుందూరు గ్రామం తీసుకువెల్లి అక్కడి నుండి నాందేడ్ వైపు తీసుకు వెళ్లారని,ఈ క్రమంలో ధరణి మనసు మార్చాలని ప్రయత్నం చేశారన్నారు. కాగా ధరణి కుటుంబ సభ్యులు బోయిన్పల్లి పోలీస్ స్టేషన్లో కిడ్నాప్ పై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ టీం ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారని ఎస్పీ వివరించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్న విషయం తెలుసుకొని కిడ్నాప్ కు పాల్పడ్డ నిందితులు ధరణిని తిరిగి బూరుగుపల్లి గ్రామ శివారులో విడిచిపెట్టగా, ఆమె బోయినపల్లి పోలీస్ స్టేషన్లో పోలీస్ స్టేషన్కు చేరుకొని వివరాలు వెల్లడించిందని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో జక్కు లక్ష్మీ ,జక్కు రాజశేఖర్ , కత్తి రమేష్ ఏ రాము,గొట్టే మనోహర్ ,గొట్టే పద్మ , ఎక్కలదేవి బాలకృష్ణ ,గొట్టే పద్మ ,టిల్లు,జగదీష్ ఏజగ్గా లపై కేసు నమోదు చేసి ఆదివారం జక్కు లక్ష్మీ ,జక్కు రాజశేఖర్ , కత్తి రమేష్ ఏ రాము,గొట్టే మనోహర్, ఎక్కలదేవి బాలకృష్ణ లను వేములవాడ బాల్ నగర్ ప్రాంతంలో అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. గొట్టే పద్మని మంగళవారం వేములవాడ లో అదులోకి తీసు కొని రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్పీ వివరించారు. పరారిలో ఉన్న మరో ఇద్దరు వ్యక్తులను త్వరలోనే పట్టుకోవడం అరెస్టు చేసా మన్నారు.కొనరావుపేట్ మండలానికి చెంది ప్రస్తుతం కామారెడ్డి లో ఉంటున్న గొట్టే మనోహర్, గొట్టే పద్మ అనే మాజీ నక్సలైట్లు ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తాం అని అమాయక ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. వీరిపై రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి ,జగిత్యాల జిల్లాలో పలు కేసులు ఉన్నాయని,గొట్టే పద్మ, మనోహర్ లకి సంబంధించిన బాధితులు ఎవరైనా ఉంటే సబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. మాజీ నక్సలైట్ల పేరుతో బెదరింపులకు పాల్పడితే సహించ బోమన్న ఎస్పి, అలాంటి వారి సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని చెప్పారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,సి.ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సీజనల్ జ్వరాల వ్యాప్తి కట్టడికి చర్యలు

## - మంథని మండలం గుంజపడుగు గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య మంథని**

గ్రామాలలో సీజనల్ జ్వరాల వ్యాప్తి కట్టడి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు . మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలం గుంజపడుగు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. గుంజపడుగు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, వైరల్ జ్వరాలకు గురైన గ్రామస్థుల ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వర్షాకాలంలో నిల్వ ఉన్న నీటిలో దోమలు వ్యాప్తి చెంది వైరల్ జ్వరాలు, డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా మొదలగు జ్వరాల వ్యాప్తి దారి తీస్తాయని,



ఇండ్లలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత ద్వారా మాత్రమే వైరల్ జ్వరాల ను అరికట్టవచ్చని కలెక్టర్ తెలిపారు. వైరల్ జ్వరాలు వచ్చిన ఇండ్లలో నీరు నిల్వ ఉండటం గమనించిన కలెక్టర్ వెంటనే నిల్వ చేసిన నీటిని , ఆ స్థలాన్ని శుభ్రం చేయించారు. నీరు నిల్వ ఉండటం వల్ల వచ్చే ప్రమాదాలపై గ్రామంలో విస్తృతంగా ప్రచారం కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోడ్లపై కూడా ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉన్న పక్షంలో దోమలు రాకుండా ఆయిల్ బాల్స్ వినియోగించాలని అన్నారు. గ్రామంలో రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. పరిసరాల అపరిశుభ్రత కారణంగా డెంగ్యూ, మలేరియా మొదలగు వైరల్ జ్వరాల వ్యాప్తి పెరిగి ప్రజల ఆరోగ్యం దెబ్బ తింటుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ , మంథని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణ చందర్ రావు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## రైతులకు ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలి..

### - సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

**సూర్య-పెద్దపల్లి టౌన్**



తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఆంక్షలు లేకుండా నెరవేర్చాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. ఈరోజు పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ గారికి సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ ఈ దేశానికి రైతే వెన్నుముక అని, రైతు లేనిదే రాజ్యం లేదని గొప్పలు చెబుతున్నటువంటి పార్టీలు అధికారంలోకి రాగానే రైతుకు సంబంధించినటువంటి సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రైతు రుణమాఫీ కి సంబంధించి ఇలాంటి ఆంక్షలు వల్ల రైతులలో ఆందోళన నెలకొంది. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం 60 శాతం రుణమాఫీ చేయగా ఇంకా 40% రుణమాఫీ చేసే దిశగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోడం స్వామి, రేణుకుంట్ల ప్రీతం, కల్లెపెల్లి నవీన్, గొడిసెల ప్రణీత్, పెరక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రమంతటా హైడ్రా బుల్డోజర్ నడిపించాలి

### -ఆక్రమణకు గురవుతున్న చెరువు, కుంటలు..

### -బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు సురేష్? రెడ్డి..

**సూర్య-పెద్దపల్లి టౌన్**



రాష్ట్ర రాజధాని పరిధిలోని చెరువులు, కుంటల స్థలాలను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాల తొలగింపు కార్యక్రవాన్ని రాష్ట్రమంతా విస్తరింపజేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రభుత్వానికి బహిరంగ లేఖను విడుదల చేశారు.
ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణాలోని అన్ని జిల్లాలోని చెరువులు, కుంటల స్థలాలను రాజకీయ నాయకులు, బడా వ్యాపారులు, రియల్ సంస్థలు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీనితో వేల ఎకరాల్లో ప్రభుత్వ చెరువు, కుంటల భూములు అన్యాక్రాంత మయ్యాయని పేర్కొన్నారు. జిల్లాల్లో ఆక్రమణకు గురైన చెరువులు, కుంటల స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునే బాధ్యతను తెలంగాణా ప్రభుత్వం చేపట్టాలను కోరారు. హైదరాబాద్? డిజాస్టర్? మేనేజ్?మెంట్? కమిటీ (హైడ్రా) పరిధిని విస్తరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా బుల్డోజర్ చర్యలు కొనసాగేలా చూడాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో సైతం పలువురు రాజకీయ ప్రముఖులు, వ్యాపారులు కలిసి చెరువులు, కుంటలను కబ్జా చేస్తున్నారని సురేష్? రెడ్డి ఆరోపించారు. చెరువులు, కుంటలు ఫుల్? ట్యాంట్? లెవల్?, బఫర్? జోన్? పరిధిలో నిర్మాణాలు చేస్తు అక్రమిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. జిల్లాలోని చెరువులు, కుంటలు కబ్జా కాకుండ చూడాలని, ఇందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఇప్పటికే అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయాలన్నారు. చెరువులు, కుంటలను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టిన వారిలో ఎవ్వరు వున్నా వదిలిపెట్టవద్దని, అధికార, ప్రతిపక్ష పక్షపాతం చూపకుండా తొలగింపులు కొనసాగాలని స్పష్టం చేశారు. చెరువులు, కుంటలను ఆక్రమించుకున్న వారి చిట్టా రూపొందిస్తామని సురేష్ రెడ్డి ప్రకటించారు.



## వెల్ఫేర్ బోర్డు నిధులను ఎల్ఐసి కి ఇవ్వాలన్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

### - భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి

**సూర్య, సెంటినరీ కాలనీ**

భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ఎల్.ఐ.సి కి ఇవ్వాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండలం లో కార్మికులతో కలిసి స్వామి మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డులో నిల్వ ఉన్న రూ.3600/- కోట్లు ఉన్న వెల్ఫేర్ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికులకు దక్కకుండా చేయడానికి ఎల్ఐసి కి ఇవ్వాలనే తీసుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను కార్మికులు (పనిముట్లు)యంత్రాలను కొనుక్కునేందుకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలన్నారు. చాలావరకు కన్స్ట్రక్షన్స్ నిర్మాణాలన్నీ యంత్రాలు సహాయంతోనే నిర్మిస్తున్నారన్నారు. యంత్రాలు లేక చాలా మంది నిర్మాణ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కార్మికులు ఇప్పటికే అనేక రకాల ఇబ్బందులకు గురవుతూ నానా కష్టాలు పడుతున్న భవన నిర్మాణ కార్మికులకు ఎల్ఐసి కి ఇవ్వాలనే నిర్ణయం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రభుత్వం తీసుకునే నిర్ణయం నిర్మాణ కార్మికులకు శాపంగా మారుతుందన్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలు దక్కకుండా పోతాయి అన్నారు. ప్రభుత్వం మరోసారి ఆలోచించి ఎల్.ఐ.సి కి ఇవ్వాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఇప్పుడు నడుస్తున్న పద్ధతిలోనే క్లైములు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో లేబర్ డిపార్ట్మెంట్ ద్వారానే అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎస్కే షరీఫ్, కుసుమ సురేష్, వంగరి భూమయ్య, వెంగళ రాములు, జంగిలి.తిరుపతి, బనుక అంజయ్య, పాల్గొన్నారు.

## 29 నుండి గ్రామాల్లో ఆర్ఎంపీ పీఎంపీ వైద్యుల సేవలు నిలిపివేత

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ఆర్.ఎం.పి అండ్ పీఎం పి లపై టి ఎస్ ఎం సి దాడులకు నిరసనగా ఆర్ఎంపి అండ్ పి.ఎం.పి వైద్యులు ఈ నెల 29 నుండి గ్రామాల్లో ఆర్ఎంపీ పీఎంపీ వైద్యుల సేవలు నిలిపివేస్తున్నట్లు ఆర్.ఎం.పి పి.ఎం.పి ల సంఘం జిల్లా అధ్యక్షులు టి శ్రీనివాసమూర్తి పిలుపునిచ్చారు. అలాగే 29 గురువారం ఉదయం 11 గంటలకు పెద్దపల్లి అంబేద్కర్ విగ్రహం వద్దకు ఆర్ఎంపీలు అండ్ పిఎంపీలు అందరూ తప్పక హాజరు కాగలరు. ప్రభుత్వం స్పందించే వరకు నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు . గ్రామాల్లో ఏళ్లుగా కొనసాగిస్తున్న వృత్తిని అర్ధాంతంగా మూసివేయడం వలన ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు .దీనికి ప్రజలందరూ సహకరించగలరని మనవి. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం పి, పి ఎంపి ల జిల్లా గౌరవ అధ్యక్షులు అజీజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి ఎస్ శంకర్, జిల్లా ప్రచార కార్యదర్శి రామగిరి శంకర్ , వివిధ మండలాల అధ్యక్షులు , కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య కాల్వశ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంతోపాటు ఊశన్నపల్లి, పెగడపల్లి గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను యాదవ సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ముందుగా పూజా కార్యక్రమాన్ని గ్రామ పురోహితుల వేద మంత్రాల తో ప్రారంభించారు. అలాగే చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపీకల వేషధారణలతో ఆకట్టుకున్నారు. నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు గోపగోని సారయ్య గౌడ్,నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి లు వంగల తిరుపతిరెడ్డి, గంట రాములు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు యాదవ సంఘం మండల అధ్యక్షులు గాజన వేన సదయ్య నాయకులు అల్లం దేవేందర్, ముస్కె రవి, పెంట రాజేశం లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పరిరక్షించాలని వినతిపత్రం అందజేత

**సూర్య కమాన్‌పూర్**



ప్రభుత్వ భూములను పరిరక్షించాలని మంగళవారం కమాన్పూర్ తాసిల్దార్ ఆరిఫోద్దీన్ కు బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కమాన్పూర్ మండల పరిధిలో గల అన్ని చెరువులు, కుంటలు, ఎస్ఆర్ఎస్పి కెనాల్ లు, పంట కాలువలు, ప్రభుత్వ భూములు పై అక్రమంగా, వాటిలో అక్రమ కట్టడాలపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, రాష్ట్రంలో హైడ్రా తరహాలో తక్షణమే చర్యలు చేపట్టి ప్రభుత్వ భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి అట్టి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోగలరని అవసరమైతే ప్రభుత్వం లేని నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కుటుంబాలకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు గ్రామపంచాయతీ మాజీ కోఆప్షన్ పొన్నం నవీన్ కుమార్ నాయకులు ఎల్లబోయిన రామ్మూర్తి తోట రాజకుమార్ సాన సురేష్ లతోపాటు పాల్గొన్నారు.

## రికార్డు అసిస్టెంట్ పోస్ట్ కొరకు దరఖాస్తు సమర్పించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆగస్టు 30లోపు సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నందు రికార్డు అసిస్టెంట్ పోస్ట్ కొరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు సమర్పించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా వారధి సొసైటీ మెంబర్ సెక్రెటరీ మంగళవారం తెలిపారు.రామగుండం నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల నందు ఖాళీగా ఉన్న రికార్డ అసిస్టెంట్ ఉద్యోగం కొరకు పెద్దపల్లి జిల్లా నివాసులై ఉండి ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ పరీక్ష పాసై మెడికల్ రికార్డుల నిర్వహణ యందు ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిప్లమా ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు, మెడికల్ రికార్డుల నిర్వహణ నందు అనుభవం కలిగిన అభ్యర్థులు పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ లోనే జిల్లా ఉపాధి కార్యాలయ ఆవరణలో ఆగస్టు 30 సాయంత్రం ఐదు గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఉద్యోగం కాపాడుకుంటే... కుటుంబానికి భద్రత

### -అడ్రియాల జీఎం కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**

అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి. లో 48 రోజుల శిక్షణ పూర్తయిన 15 మంది డిపెండెంట్లకు మంగళవారం జీ.ఎం. కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు పోస్టింగ్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేయాలని కోరారు. అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి ముమ్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబం తో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్ వోటు జీ. ఎం బండి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు కాలేపు.చంద్రశేఖర్, పి.డి.సుధాకర్, మల్లన్న పాల్గొన్నారు.



# యూపీఎస్సి మెయిన్స్‌కు అర్హత సాధించిన జగిత్యాల యువకుడు

**సూర్య జగిత్యాల**

దేశంలో అత్యున్నత పోటీ పరీక్ష యూపీఎస్సి నిర్వహించిన ప్రిలిమినరి పరీక్షలో ఉత్తీర్ణులై మెయిన్స్‌కు జగిత్యాల పట్టణానికి చెందిన యువకుడు అంకం కళ్యాణ్ కుమార్ ఎంపిక య్యారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారతదేశంలో అత్యున్నత యూపీఎస్సీ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులై మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన యువకులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకానికి ఒక లక్ష రూపాయల ప్రగతి పురస్కారాన్ని అందించారు. ఈ పథకానికి జగిత్యాల పట్టణంలోని మధ్యతరగతి కుటుంబానికి



చెందిన అంకం కళ్యాణ్ కుమార్ అర్హత సాధించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కును అందుకున్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఉన్నారు.బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ చదివి ఈ పోటీ పరీక్షకు ప్రిపేర్ కాగా ఈ సంవత్సరంలో సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష లోను అదేవిధంగా టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలోను మెన్స్ కు కళ్యాణ్ కుమార్ అర్హత సాధించారు. కళ్యాణ్ తల్లిదండ్రులు అంకం దేవేందర్ లావణ్య కాగా ఆర్టీసీలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అర్హత పొందిన కళ్యాణ్ తో పాటు తల్లిదండ్రులు దేవేందర్, లావణ్య లను జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి సుధాకర్, అంకం మంగేష్, చింతల రాజేశం, కోడూరి రాజేంద్రప్రసాద్ తదితరులు అభినందించారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తను సముచిత స్థానాల్లో ఉంచుతాం

**- కష్టకాలంలో నా వెంట ఉన్న ప్రతి కార్యకర్త నా కుటుంబ సభ్యుడే - కష్టపడితే అవకాశాలు వాటంతట అవే వస్తాయి**

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకం**

**సూర్య ధర్మపురి:**

కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను సముచిత స్థానంలో ఉంచుతామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన నియోజకవర్గస్థాయి యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రతి కష్టంలో నన్ను వెన్నంటిఉంటూ నాకు గెలుపుకి కృషి చేయడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ప్రస్తుతం ప్రభుత్వ విప్ హెూదాలో కొనసాగడం జరుగుతుందని అన్నారు. పార్టీ గెలుపుకై కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో సముచిత స్థానం లభిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ధర్మపురి మండలం నుండి అప్పం తిరుపతి,



బుగ్గారం మండలం నుండి రెంటం శ్రీధర్, వెల్గటూర్ మండలం నుండి పూదరి రమేష్, పెగడపెల్లి మండలం నుండి పురుషోత్తం అనిల్, ధర్మారం మండలం నుండి సొగల తిరుపతి, గొల్లపెల్లి మండలం నుండి పురంశెట్టి గౌతమ్ లను యూత్ అధ్యక్షులుగా, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా ధర్మారం మండలంకి చెందిన ఆశోధ అజయ్ లను ప్రకటించారు, అనంతరం సభ్యత నమోదు ప్రక్రియను లాంచనంగా ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మంథని నియోజకవర్గం తర్వాత ధర్మపురి నియోజక వర్గం గురించి అడిగే స్థాయిలో పని చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మండలంలో అత్యధికంగా సభ్యత్వం నమోదు చేయాల్సిన బాధ్యత ప్రతి యూత్ అధ్యక్షుడి పైన ఉందని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన సంక్షేమ పథకాలను సోషల్ మీడియాలో ప్రచారం చేయాల్సిన బాధ్యతయూత్ కాంగ్రెస్ పైన ఉందన్నారు.రాష్ట్ర స్థాయిలో మన ధర్మపురి నియోజకవర్గాన్ని సభ్యత్వ నమోదులో ముందుండే విధంగా కృషి చేయాలని కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగ సమానత్వం ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన

**సూర్య జగిత్యాల**



జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికార కేంద్ర బృందం వారు నిర్వహిస్తు న్న 100 డేస్ స్పెషల్ అవేర్నెస్ ఫర్ సంకల్ప్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు..ఇందులో భాగంగా, లింగ సమానత్వం గురించి, లింగ వివక్షత గురించి, మగ పిల్లలకి లింగ సమానత్వం ప్రాముఖ్యత గురించి వివరించారు. పొక్సో, భేటీ బచావో భేటీ పడావో గురించి వివరించారు. విద్య తోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి తెలిపారు. మహిళ హక్కులు రక్షణల గురించి కెరీర్లో ఎలా ఎదగాలి అనే దాని గురించి వివరించారు.సఖి అందించే సేవలు గురించి, సైబర్ నేరాల గురించి, వాటి వలన కలిగే అనర్ధాల నుండి ఎలా బయట పడాలి, 181,1098, చైల్డ్ హెల్ప్ లైన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ లక్ష్మినారాయణ, జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం అశ్విని , జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, స్వప్న, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు బృందం విద్యార్థినులు పాల్గొన్నారు.

## వీధి కుక్క దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికపల్లిలో మంగళవారం దారుణం జరిగింది. ఇంటి ముందు ఆడుకుం టున్న పదకొండు నెలల చిన్నారి అనుష్క పై వీధి కుక్క దాడి చేసింది. ఈ దాడిలో తీవ్ర గాయాలైన చిన్నారిని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లాలో చిన్నారులపై కుక్కలు దాడి చేస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## చదివిన పాఠశాలకు చేయూతనందివ్వడం అభినందనీయం

**సూర్య,రాయికల్**



విద్యార్థులు తాను చదివిన పాఠశాలకు చేయూతనందివ్వడం శుభసూచకమని మాజీ సర్పంచులు బెక్కెం తిరుపతి,మండ జల రమేష్ అన్నారు. రాయికల్ మండలం మూటపెల్లి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి గుండ స్వాతి సాఫ్ట్ వేర్ రంగంలో కొలువు సాధించిన సందర్భంగా రూ.10 వేల విలువగల కంప్యూటర్ ను పాఠశాలకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని,ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన గుండ స్వాతి సాఫ్ట్ వేర్ రంగంలో కొలువు సాధించడం చదువుకున్న ప్రాముఖ్యతను తెలుపుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు సాంకేతిక విద్య సౌకర్యాన్ని అందించిన పూర్వ విద్యార్థినీ ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల పూర్వ విద్యార్థి గుండ స్వామి, ఉపాధ్యాయులు ,గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో రేకుర్తి వైద్యులచే మంగళవారంనిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి , వైస్ చైర్మన్ చిదుర సురేష్ , 320జి గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి ఉచిత నేత్ర వైద్య శిబిరానికి ఏంబేరి సత్యనారాయణ కోరుట్ల కాంగ్రెస్ నాయకులు (30 వ వార్డు) స్పాన్సర్ చేయడంతో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి యందు ఉచితంగా నిర్వహించబడే మోతేబిందు కంటి ఆపరేషన్ కొరకు డాక్టర్ ప్రభాకర్ చే 100 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 45 మంది ఆపరేషన్లకు ఎంపిక కావడం తోవీరిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగింది. ఇట్టి వైద్య శిబిరంలో క్లబ్ అధ్యక్షురాలు పోతని శ్రీలత, కార్యదర్శి పొలాస గీతారాణి, కోశాధికారి మంచాల రోజారమణి, జోన్ చైర్మన్ ఆడెపు కమల, అల్లాడి శోభ, జిల్లా నాయకులు, గుంటుక చంద్ర ప్రకాష్ , అల్లాడి ప్రవీణ్, ఆడెపు మధు, మంచాల జగన్,శ్రీగద్దె నరేందర్ , పొలాస రవీందర్, కుందారపు ప్రేమలత, కొత్త లౌక్య పాల్గొన్నారు.

## అధిక చార్జీలు వసూలు చేస్తున్న డయాగ్నోస్టిక్స్ సెంటర్లపై DMHO చర్యలు తీసుకోవాలి

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రస్తు తం 33 డయాగ్నొస్టిక్ సెంటర్స్ ఉండగా ఇవన్నీ కలిసి మూకు మ్మడిగా సిండికేట్ అయ్యి, ప్రభు త్వం నిర్ధారించిన రేట్లను తుంగలో తొక్కి, స్వయంగా వారే అసోసియేషన్ పేరిట నిర్ధారించుకున్న చార్జీలను పేదప్రజల నుంచి అనేక ఇబ్బందులు పడుతు జబ్బుల బారిన పడిన రోగులనుంచి ఎక్కువ చార్జీలు వసూలు చేస్తూ, సొమ్ము చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఉదార స్వభావంతో సేవను అందిస్తూ ప్రజలకు ఉపయోగపడుతుంటే ఈ ప్రైవేటు సంస్థలు డబ్బును సొమ్ము చేసుకుంటూ, ప్రజలను పీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా ప్రైవేటు డయాగ్నోస్టిక్ సెంటర్లలో ప్రభుత్వం నిర్ధారించిన ధరల పట్టికను (ఏ ఏ పరీక్షకు ఎంత చార్జీ ఉంటుందో) ప్రజలందరికీ కనిపించే విధంగా ఏర్పాటు చేసే నిబంధన ఉన్నప్పటికిని దానిని కనుమరుగు చేసి వారి అసోసియేషన్ నిర్ధారించిన ఎక్కువ చార్జీల పట్టికను చూపుతూ ప్రజల నుంచి అధిక సొమ్మును వసూలు చేయడం చాలా దారుణమని జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల మహేందర్ మండిపడ్డారు. ఇట్టి విషయమై పలు సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్, వైద్య అధికారులకు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని తెలియజేశారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారి స్పందించి పలు డయాగ్నొస్టిక్ సెంటర్లు చేసే అరాచకా లను, దోపిడిని వెంటనే అదుపు చేసి ప్రభుత్వాన్ని నిర్ధారించిన చార్జీలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేపట్టుతామని తెలియజేశారు, ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి మరియు జిల్లా నాయకులు దేవయ్య, కరుణాకర్, నర్సయ్య, అంకుష్, రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## యూపిస్ ను వ్యతి రేకించి ఓపిస్ అమలుకు కృషీ చేయాలని జేపసీ చైర్మన్ కు టీసిపిఎస్ఈఏ వినతి

**సూర్య గన్నేరువరం**



యూపిస్ ను వ్యతిరేకించి ఓపీస్ అమలుకు కృషీ చేయాలని ఎంప్లాయిస్ టీచర్స్ పెన్షనర్స్ జెఏసి చైర్మన్ మారం జగదీశ్వర్ కు హైదారాబాద్ లోని టీఎన్ జీ ఓ సెంట్రల్ యూనియన్ భవన్ లో టీసిపిఎస్ఈఏ రాష్ట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుప్పాల కృష్ణ కుమార్ హన్మండ్ల భాస్కర్ లు వినతి పత్రం అందజేశారు. యూపిస్ విధానం ఉద్యోగులకు లాభదాయకంగా లేదని ఒక్క రూపాయి కూడా చందా వసూలు చేయకుండా 1980 రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించుటకు కృషి చేయాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. జేఏసీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయాలనీ కోరారు. సీపీస్ రద్దు కోసం జేఏసీ పక్షాన ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో టీ ఎన్జీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు ఎమ్ సత్యనారయణ గౌడ్ కో%శీ%డాల్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

## ముత్యంల బయటకు వచ్చిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొండయ్య**

**సూర్య బోయిన్నపల్లి**



బోయినపల్లి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య మాట్లాడుతూ పాలసీలో ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ కక్ష్యతో దర్యాప్తు సంస్థలు పెట్టిన కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కి అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు కావడంతో హర్షం వ్యక్తం కత్తెరపాక కొండయ్య ఆధారాల్లేని కేసులో ఐదు నెలలు జైలులో ఉంచడం బాధాకరమని,రాజకీయ కుట్రలలో భాగంగా తెలంగాణ సాధన ఉద్యమ నాయకురాలును అక్రమ అరెస్ట్ చేసారు 166 రోజుల న్యాయ పోరాటానికి ధర్మమే గెలిచింది,కక్ష సాధింపు చేర్యలో భాగంగా ఢిల్లీ మద్యం కేసులో అక్రమంగా అన్యాంగా ఈ డి సి బి ఐచేత కేసులు పెట్టించి జైల్లో పెట్టి బాధ పెట్టారు.చివరికి న్యాయమే గెలిచిందని ఎమ్మెల్సీ కవిత కు భారతదేశ అత్యుత్తమ న్యాయస్థానం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు కావడం వలన హర్షంవ్యక్తం చేశారు.

## సివిల్స్‌లో విజేతలుగా నిలవండి...

# మెయిన్స్ లో విజయం సాధించిన వారికి రూ.లక్ష అందజేస్తాం

-సివిల్స్ లో తెలంగాణ సత్తా చాటి తెలంగాణ గౌరవాన్ని జాతీయ స్థాయిలో నిలపాలి

-సివిల్స్ మెయిన్స్ కు క్వాలిఫై అయిన 135 మందికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం కింద రూ.లక్ష చొప్పున చెక్కుల అందజేత

-రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం పెరగాలని.. ముఖ్యంగా సివిల్స్ లో మన వారి సంఖ్య పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి కాలరీస్ సామాజిక బాధ్యత నిధులతో ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద సివిల్స్ మెయిన్స్ కు ఎంపికైన 135 మందికి అభ్యర్థులకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో రూ.లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సివిల్స్ లో ఎంపిక కావడమనే ఏకైక లక్ష్యమే ఉండాలని, కుటుంబ, ఆర్థిక, ఇతర సమస్యలను పట్టించుకోవద్దని సూచించారు. మెయిన్స్ లోనూ ఉత్తీర్ణత సాధిస్తే మరో లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తెలంగాణ మేధో సంపత్తిని దేశవ్యాప్తం చేయాలన్న ఉద్దేశంతో సివిల్స్ కి హాజరవుతున్న యువతకు ఆర్థిక ఇబ్బందులు తగ్గించడానికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించి తొలివిడతగా 135 మంది తెలంగాణ వ్యాప్త అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ విశిష్టమైన పథకం రూపకల్పనకు కృషిచేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేస్తు సింగరేణి సంస్థ సహకారాన్ని ప్రశంసించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద వర్గాల పిల్లలు ఆర్థిక ఇబ్బందుల వల్ల సివిల్స్ లక్ష్యానికి దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సహకారం అందించడం ద్వారా ఎక్కువ మంది సివిల్స్ పట్ల ఆసక్తి పెంచుకోవడం కోసం ఈ పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. సింగరేణి సహకారంతో అమలు తెలుపుతున్న ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న అభ్యర్థులందరూ తమ లక్ష్య సాధన పైన దృష్టి ఉంచి ఎక్కువమంది విజయం సాధించాలని , తెలంగాణ గడ్డకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సివిల్స్ అభ్యర్థుల కోసం సింగరేణి సౌజన్యంతో చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం వినూత్నమైన పథకమని దీని వల్ల తెలంగాణ నుంచి ఎక్కువమంది సివిల్స్ లో విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా సంస్థ సీఎండీ ఎన్.బలరాం సభకు స్వాగతం పలుకుతూ ఈ పథకం ప్రారంభించిన నెల రోజుల్లోనే 172 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా అర్హులైన 135 మందిని ఎంపిక చేసామని వారిలో ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరీలో 21 మంది, ఓబీసీ కేటగిరిలో 62 మంది, ఎస్సీ కేటగిరీ నుంచి 19 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 33 మంది ఉన్నారన్నారు. వీరిలో 22 మంది యువతులు ఎంపికయ్యారని పేర్కొన్నారు.

**135 మందికి స్వయంగా చెక్కులు ఇచ్చిన ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి:-**

సాధారణంగా ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనే మంత్రులు లేదా ఎమ్మెల్యేలు ఐదు లేక పది మందికి చెక్కులు స్వయంగా అందజేయటం చూస్తుంటాం. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హాజరైన 135 మంది కూడా తాను చెక్కులు ఇవ్వడానికి ఉంటామని చెప్పి అందరికీ చెక్కులను పంపిణీ చేయడం విశేషం. దీనిపై సివిల్ అభ్యర్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ , కమ్యూనికేషన్స్ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాలరావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, మాలోత్ రాందాస్ నాయక్, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ బి.జనక్ ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు, ఎన్. వి.కే. శ్రీనివాస్, జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్) ఎస్ డీఎం సుభాని, అధికారుల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి సంపత్**

**సూర్య, కరీంనగర్ టౌన్**

రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న విషరాలను నుండి ప్రజలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి విషరాలనుంచి ప్రజలను కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. హైదరాబాదులో సుందరయ్య పార్క్ దగ్గర జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు జరాల నుండి కాపాడేందుకు ప్రత్యేక హెల్త్ కిట్లను ఏర్పాటు చేసి డాక్టర్లు నియమించి గ్రామాలలో ప్రత్యేక టీముల ద్వారా సర్వేలు చేయించి మందులు అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఈ విష జ్వరాలను కాపాడేందుకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు .ఇప్పటికే గ్రామాలలో పేద ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్లో యొక్క దోపిడిని నియంత్రించి ఈ క్లిష్ట సమయంలో తక్కువ రుసుముతో పేదలకు వైద్యం అందించే విధంగా ప్రైవేటు ఆసుపత్రి యజమానియాలపై ఒత్తిడి తీసుకురావాలని అదేవిధంగా సేవ దృక్పథంతో పనిచేస్తున్న ఆసుపత్రులకు ప్రభుత్వం ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి గ్రామంలో దోమలు పెడితే నుండి ప్రజలను రక్షించేందుకు ప్రత్యేక పారిశుద్ధ్యం, వాకింగ్ మిషన్స్ తో బ్లీచింగ్ తో పరిశుభ్రమైన త్రాగునీరు అందించే విధంగా గ్రామపంచాయతీలకు మున్సిపాలిటీ కార్పొరేషన్లకు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు.




## కవితకు బెయిల్ వస్తుందని బిఆర్ఎస్ నేతలకు ముందే ఎలా తెలిసింది

**- బిజెపి, బిఆర్ఎస్ మైత్రి కొనసాగుతుందని స్పష్టమైంది**

**- ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలువురు ఢిల్లీ పెద్దల ప్రమేయంతోనే ఢిల్లీ మద్యం కేసులో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు అవుతుందనే ముందస్తు సమాచారంతోనే బిఆర్ఎస్ నేతలు మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ గంగుల ముందుగానే ఢిల్లీకి చేరుకున్నారని, కవితకు బెయిల్ మంజూరు పై కేటీఆర్ రహస్యంగా మంతనాలు జరిపినట్లుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.అయినా ఆయన మాట్లాడుతూ ఇదిలా ఉండగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవిత ఒక బాధ్యత గల ఎమ్మెల్సీ పదవిలో కొనసాగుతూ తెలంగాణ మహిళా సమాజం తలదించుకునేలా మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా దాదాపు 166 రోజుల పాటు తీహార్ జైల్లో శిక్ష అనుభవించి నేడు బెయిల్ పై విడుదలవుతుండగా దాన్ని పెద్ద ఘనకార్యం సాధించినట్లుగా టిఆర్ఎస్ నేతలు స్వీట్లు పంచుకోవడం సిగ్గుచేటు అని అన్నారు.కవిత నిర్దోషి అయినప్పుడు గడిచిన ఆరు నెలల్లో కేసీఆర్ ఎందుకు కవితను కలవలేదని, ఈ వ్యవహారంపై ఎందుకు నూరు మెదపడం లేదని ప్రశ్నిస్తున్నాము. ఎమ్మెల్సీ కవిత బెయిల్ మంజూరుతో బిజెపి - బిఆర్ఎస్ మైత్రి కొనసాగుతుందని మరోసారి స్పష్టమైనది. ఎమ్మెల్సీ కవిత వ్యవహారం తెలంగాణ మహిళా సమాజాన్ని తలదించుకునేలా చేసింది అని అన్నారు.

## ప్రభుత్వ ఆస్తులు కబ్జాదారుల నుండి కాపాడాలి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఆస్తులైన చెరువులు, కుంటలను కబ్జాదారుల నుండి కాపాడాలని ముదిరాజ్ మహాసభ నాయకులు కొలిపాక సమ్మయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలోని మోడల్ చెరువు, గుండ్ల చెరువు, గంగోని కుంట, బట్టోని కుంట, చంద్రవాని కుంట లతో పాటు ఆంజనేయ స్వామి దేవాలయ భూములు, జూనియర్ కళాశాల ఉన్నత పాఠశాల కు చెందిన భూములు కూడా చాలా మంది పలుకుబడి కలిగిన వ్యక్తులు కబ్జా చేశారని, ఇప్పటికైనా ప్రభుత్వం మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలి

**- కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ అనుమల్ల చంద్ర మౌళి డిమాండ్**

**సూర్య, కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణంలో కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి మాట్లాడుతూ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ ఇంతవరకు కొంత మేర కాలేదు అని తక్షణమే రుణమాఫీ కానీ రైతులను గుర్తించి వారికి రుణమాఫీ నిర్వహించాలని తెలిపారు. రైతుల రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతుందని తక్షణమే ఇటువంటి చర్యలు మానుకొని రైతులందరికీ న్యాయం చేసే విధంగా రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో ఆయన వెంట రైతులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి దిక్కెవరు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

కట్టుకున్న భర్త లేదు, కడుపున పుట్టిన పిల్లలు లేరు ఉండేందుకు ఇల్లు లేదు, స్థిర, చర ఆస్తులు లేవు ఆరోగ్యం బాగాలేక అద్దె ఇంటిలో నివాసమై ఉంటున్న ఓ వృద్ధురాలు కాలుకు ఇన్ఫెక్షన్ సోకి హాస్పిటల్ చేరితే సపర్యలు చేసే వాళు లేని దినస్థితి మంగళవారం వెలుగు చూసింది. కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండల కేంద్రానికి చెందిన గోరిమియా- బిస్మిల్లా బేగం గత నాలుగు దశాబ్దాల క్రితం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి పొట్ట చేత పట్టుకుని దినసర కూలీలుగా అదే ఇంటిలో ఉంటూ జీవనం సాగించారు. ఈ క్రమంలో గత 12 ఏండ్ల క్రితం గోరేమియా అనారోగ్యంతో మృతిచెందగా బిస్మిల్లా బేగం అయోమయంలో పడిపోయింది. 80 ఏండ్ల వృద్ధురాలైన బిస్మిల్లా ఎడమకాలు ఫైలేరియా సోకి ఇబ్బంది పడుతున్నది. సొంతిల్లు లేక తనకు వచ్చే నెల పెన్షన్ రూ. 2 వేలు నుంచి వెయ్యి రూపాయలు ఇంటి అద్దె చెల్లిస్తూ కాలం గడుపుతున్నది. గత ఐదు రోజుల క్రితం కాలు ఇన్ఫెక్షన్ అయ్యి పరిస్థితి విషమంగా మారగా హైదరాబాద్ లోని గాంధీ హాస్పిటల్లో ఆపరేషన్ చేయించారు. నెల రోజుల వరకు గాయం మానుతుందని అప్పటివరకు ఆమెకు సేవలు చేసేందుకు ఒకరు ఉండాలని వైద్యులు చెప్పడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితులో స్థానికులు వేములవాడ హాస్పిటల్ కు తరలించారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వృద్ధురాలిని ప్రభుత్వ మానవీయ కోణంలో ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. నెలపాటు ఆమెకు సపర్యలు చేసేందుకు ఎవరినైనా ఏర్పాటు చేయాలని స్థానికులు భావించి దాతల సాయం కోసం అర్థిస్తున్నారు. సాయం చేయాలనుకునేవారు ఫోన్ పే నెంబర్. 8790708211 కు డబ్బులు పంపించాలని కోరారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి రిమాండ్

**సూర్య, ఎల్లారెడ్డి పేట**

మండలంలోని హరి దాస్ నగర్ గ్రామ శివారులో గంజాయి అమ్ముతున వ్యక్తిని పట్టుకుని రిమాండ్ కు తరలించారు. సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచకు చెందిన వేముల సాయి కృష్ణ వేములవాడ పట్టణంలో గంజాయి కొనుగోలు చేసి ఎల్లారెడ్డిపేట మండలంలోని పరిసర ప్రాంతాల్లో అమ్ముతూన్నట్లు తెలిపారు. మంగళవారం హరిదాస్ గ్రామ శివారులో గంజాయి అమ్ముతున్నాడన్న సమాచారంతో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు అతన్ని పట్టుకుని విచారించి 150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందని అన్నారు. ఎవరైనా గంజాయి అమ్మిన , సేవించిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## విద్యార్థులకు మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రముఖ మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ విద్యార్థిని విద్యార్థులకు మానసిక ఆరోగ్య సమస్యల పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు మానసిక ఒత్తిడి , ఆందోళన, భయం నుండి దూరంచేసి మరియు మానసిక ఆరోగ్యం పెంపొందించే విధంగా పలు సూచనలు చేశారు.విద్యార్థుల మానసిక సమస్యల కొరకు కాల్ 14416 టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఏర్పాటు చేయడం జరిగిం దని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కేదారేశ్వర్ గారు , డాక్టర్ వేణుగోపాల్ ,వైద్య బృందం,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు భగవతి విద్యార్థి

**సూర్య కరీంనగర్ టౌన్**

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు స్థానిక భగవతి పాఠశాల విద్యార్థిని ఎన్. అనిహశ్రీ ఎన్నిక కావడం జరిగిందని పాఠశాలలచైర్మెన్ రమణరావు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 13 గ్రూప్ 3 విభాగంలో పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి అనిహశ్రీ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉందని



పాఠశాలల డైరెక్టర్ బి. విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని రమణరావు,విజయలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు, పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తమ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారని ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

## బిజెపి సభ్యత్వ నమోదును వేగం చేయాలి

**సూర్య చందుర్తి**



భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని భారతీయ జనతా పార్టీనాయకులు దేవేందర్ యాదవ్ అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం పై సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు,ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కొక్కు దేవేందర్ యాదవ్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విజయవంతం చేయాలని, గతం కన్నా ఎక్కువ సంఖ్యలో సభ్యత్వం నమోదు చేసి 17 కోట్ల సభ్యత్వమున్న మన రికార్డును మళ్లీ అధిగమించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల సామాన్య జనం భారతీయ జనతా పార్టీ వైపు సానుకూలంగా ఉన్నారని ప్రతి వ్యక్తిని పార్టీలో చేర్చుకోవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు పోంచెట్టి రాకేష్, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ చిర్రం తిరుపతి, సహ ఇన్చార్జిలు పేరుక గంగరాజు అంబాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా తరహా వ్యవస్థను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు మండలలకు వర్తింపజేయాలి

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు మాట్లాడుతూ హైడ్రా తరహా వ్యవస్థను రాష్ట్రంలోని అన్ని మండలలకి వర్తింప చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. వివిధ గ్రామాలలో ఉన్నటువంటి చెరువులకు శిఖం ఎస్సారెస్పీ ఆక్రమిత భూములకు రక్షణ లేకుండా పోయిందని వాటి రక్షణకు హైడ్రా తరహా వ్యవస్థ రావాలని అలాగే గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలో ఉన్న చెరువులో అక్రమంగా నిర్మించినటువంటి పాలకేంద్రం కూల్చివేయాలని సి పిఐ నాయకులు డిమాండ్ చేశారు. రాజకీయ నాయకులు అండదండలతోటి కొంతమంది పలుకుబడి ఉపయోగించి ఎస్సారెస్పీ భూములను అక్రమంగా ఆక్రమించుకున్నారని వాటిని వెంటనే గుర్తించి ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ప్రభుత్వం చొరవ తీసుకొని హైడ్రా తరహా వ్యవస్థను రాష్ట్రంలోని అన్నీ జిల్లాలకు మండలలకు విస్తరించలని మొదటగా సిపిఐ పార్టీ తరపున మొదట పిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, కోశాధికారి ఘర్షకుర్తి శ్రీనివాస్, మండల నాయకులు కూన మల్లయ్య, బోయిని మల్లయ్య జాలి గోపయ్య, ఎండీ నయీమ్ కూన కిష్టయ్య ,సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**



డ్రగ్స్ కు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల గౌడ్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని అన్నారు. మత్తుకు బానిసైతే జీవితం చిత్తు అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్, టేకుల శ్రావణ్, బిఆర్ గౌడ్, జంగ అనిల్ కుమార్, లంకదాసరి గంగరాజు, చల్లూరి విష్ణువర్ధన్, ముక్క రవితేజ, కొండ్ర నాగరాజు, కుక్కముడి రాజేష్, బీట్ల సాయి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య విద్యార్థికి ఆర్థిక చేయుత

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణం లోని కిసాన్ నగర్ ప్రాంతానికి చెందిన నార్ల అరుణ్ కుమార్ ఇంజనీరింగ్ విద్యార్థికి పట్టణ ఆర్యవైశ్య సంఘం నేతలు ఆర్థిక చేయూత అందించారు . అరుణ్ కుమార్ తండ్రి ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు ప్రస్తుతం కొండగట్టు లోని జె ఎన్ టి యు లో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న అరుణ్ కుమార్ హాస్టల్ ఫీ ,కాలేజీ ఫీ కట్టలేని పరిస్థితి తలెత్తడంతో తల్లితండ్రులు కరీంనగర్ పట్టణ అర్య వైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ ని కలిసి అబ్బాయి చదువుకి సహాయం చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన పట్టణ అర్య వైశ్య సంఘం నేతలు మంగళవారం కరీంనగర్ లోని కార్యాలయములో అరుణ్ కుమార్ కు 6500/- రూపాయలతో పాటు బ్యాగ్ నోట్ బుక్స్ అందజేశారు. అలాగే..పట్టణ అర్య వైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ రూ .5000/-, పడమటింటి సంతోష్ కుమార్ రూ.1000/-, కోశాధికారి సూద్దాల వెంకటేష్ రూ.500/-,వాణిజ్య విభాగం ఛైర్మెన్ తోడుపునూరి హరి ప్రసాద్ బ్యాగ్ నోట్ బుక్స్ లను అందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ యువజన సంఘం అధ్యక్షులు తణుకు సాయికృష్ణ, పట్టణ సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి కొంజర్ల శ్రీకాంత్, కార్యదర్శి ఏలిమేళ్ల సతీష్ పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు చేయుత

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన మోకనపల్లి మంగవ్వ నాలుగు రోజుల క్రితం మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాకల పర్శరాములు పరామర్శించారు, బాధిత కుటుంబానికి బియ్యం నగదు అందజేశారు, ఈ కార్యక్రమంలో సనుగుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, గౌడ్, నాయకులు ఎగోళం శ్రీనివాస్ గౌడ్,బొంత సురేందర్ రావు, బొడిగే అనిల్ గౌడ్ బొల్లిపెల్లి చిరంజీవి రాదారపు రాజు,సుదర్శన్, నరేష్ స్వామి నర్సయ్య రమేష్ శోభన్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలల లైంగిక వేధింపులపై అవగాహన

**సూర్య చందుర్తి**




బాలల లైంగిక వేధింపులపై ఐసిడిఎస్, షీ టీం ఆధ్వర్యంలో చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, సందర్భంగా షీ టీం ఏఎస్ఐ ప్రమీల మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలల హక్కులు, పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు, ఎవరైనా అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తే 100, 1098 కు సమాచారంఇవ్వాలన్నారు, అలాగే బాలల హక్కుల పై అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, బాలల పరిరక్షణ కమిటీ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, లక్ష్మణ్ , సైలెన్ కోఆర్డినేటర్ సుజాత ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత కు బెయిల్ మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన బి ఆర్ ఎస్ నాయకులు

**సూర్య కమాన్‌పూర్**



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద బీ. ఆర్. ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత కు బెయిల్ మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, మాజీ కమాన్ పూర్ సర్పంచ్ నీలం సరిత బీ.ఆర్.ఎస్ యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ ఏ.ఎం.సి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు రెడ్డి రాయానర్సు, ఎలాబోయిన రామ్మూర్తి, ముకీద్, సాన సురేష్ లు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

శ్రావణమాసంలో కృష్ణపక్షంలోని నవమి రోజున వైష్ణవ సాంప్రదాయంగా జరుపుకునే కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కృష్ణాలయంలో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీధరాచార్యులు శ్రీకృష్ణ జన్మ వృత్తాంతాన్ని వివరించారు. కృష్ణ తత్వాన్ని భక్తులకు వివరించారు. కృష్ణుని జననం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటి కార్యవర్గం భక్తులు, వేద పండితులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత నియమాల పట్ల అవగాహన అవసరం - ఏసీపీ శ్రీనివాస్ జీ

**సూర్య, హుజురాబాద్**




పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ రహదారి భద్ర త నియమాలు పాటించాలని అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి అన్నారు. మంగళవారం హుజరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ... వాహనదారులందరూ తమ బైకు కు నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు వాహనంకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు వాహనం వెంటే ఉంచుకోవాలన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు ఎట్టి పరిస్థితిలోనూ వాహనం నడపరాదని అన్నారు. తల్లిదండ్రులు కూడా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, ఒకవేళ వాహనం నడిపిన భారీ జరిమానా తో పాటు శిక్ష తప్పదని ఆయన అన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ చాలామంది వాహనాలు నడుపుతున్నారని అలా చేయకూడదని ఎంత ముఖ్యమైన విషయం అయినప్పటికీ ప్రాణాలు కంటే ముఖ్యం కాదని అన్నారు. తాగి వాహనం నడిపి ప్రమాదం జరిగితే తనతోపాటు తన కుటుంబాన్ని కూడా తీరని అన్యాయం జరుగుతుందని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్, ఎస్సై షేక్ యూనస్, మహమ్మద్ అలీ, కౌన్సిలర్ ముక్క రమేష్ సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కవిత బెయిల్ పై నాయకుల హర్షం

**సూర్య కోనరావుపేట**

తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్ట్ శరతులతో కూడిన బెయిల్ మంజూరీ చేసింది. దీంతో కోనరావుపేట మండలంలోని బీఆర్ ఎస్ పార్టీ నేతలు పటాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. నిజం గెలిచిందంటూ కవితకు అనుకూలంగా నినాదాలు చేసారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపిపి వంగపెల్లి సుమలత శ్రీనివాస్ మాట్లాడుతూ ... అక్రమ కేసులతో బిఆర్ఎస్ పార్టీ ని బెదిరించలేరనీ, బిఆర్ఎస్ పార్టీ కి కేసులు,జైళ్లు కొత్త కాదని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎవరు కూడా అక్రమ కేసులకు బయపడరని అన్నారు. నిరంతరం తెలంగాణ ప్రజల పక్షాన కొట్లాడే పార్టీ బీఆర్ ఎస్ పార్టీ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ మాదాసు భూమయ్య . మండల సీనియర్ నాయకులు వంగపెల్లి శ్రీనివాస్. మామిడిపల్లి శ్రీనివాస్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ చేకూట మల్లేశం, తాళ్లపల్లి మధు, తాళ్లపల్లి శ్రీకాంత్, శ్రీనివాస్. బూరుగుపల్లి శ్రీనివాస్, సయ్యద్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి.

**- మండపాల వద్ద,నిమజ్జనం సమయంలో డి.జే లకు అనుమతి లేదు. -నిర్దేశించిన సమయానికి విగ్రహాల నిమజ్జనం పూర్తి చేయాలి**

**- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు. -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

శాంతియుత వాతావరణం లో గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణంలోని కల్యాణ లక్ష్మీ గార్డెన్స్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ శాఖల అధికారులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వహకులతో జిల్లా ఎస్పీ మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ వారికి సహకరిస్తూ, శాంతియుత వాతావరణంలో వినా౦క నవరాత్రి వేడుకలు జరుపుకోవాలని, పోలీస్ శాఖ నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. మండపాల వద్ద పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదేనన్న ఎస్పీ,ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు .మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడటం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారితో పాటు మండపాల నిర్వహకులు పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి మండపం వద్ద విధిగా పాయింట్ బుక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,పోలీస్ అధికారులు,బ్లూ కోట్



సిబ్బంది తరచు మండపాలు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.ఇనుప వస్తువులతో మండపాలు ఏర్పాటు చేయవద్దని,షాట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి మండపాలనికి నిర్వహకులు విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు.

**-మండపాల వద్ద,నిమజనం సమయంలో డి.జే లకు అనుమతి లేదు.**

నవరాత్రి వేడుకల సందర్భంగా మండపాలతో పాటు నిమజ్జనం రోజున డీజే లకు అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు.అనుమతి లేకుండా మండపాల్లో, నిమజ్జనం రోజున డీజేలు ఉపయోగిస్తే డీజేలను స్వాధీనం చేసుకోవడంతో పాటు డీజే ఓనర్లు, మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేస్తామని ఎస్పీ వార్నింగ్ ఇచ్చారు.

**-నిర్దేశించిన సమయానికి విగ్రహాల నిమజ్జనం పూర్తి చేయాలి**

గణేష్ నిమజ్జనం రోజున గణేష్ శోభయాత్ర రాత్రి 12 లోపు పూర్తి అయ్యేలా భక్తులు,గణేష్ మండపాల నిర్వహకులు పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ కోరారు. రెండు మూడు రోజుల పాటు నిమజ్జనం చేస్తూ ప్రజలకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గత సంవత్సరం నిబంధనలకు విరుద్ధంగా రెండు మూడు రోజుల పాటు నిమజ్జనం చేస్తూ ప్రజలకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై 10 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. నిమార్జననికి ముందు ప్రతి మండలంలో వివిధ శాఖలతో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఏమైనా సమస్యలు ఉంటే వారి దృష్టికి తీసుకరావాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ,డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సిరిసిల్ల ఆర్డీఓ రమేష్, మున్సిపల్ కమీషనర్ మీర్జా ఫసత్ అలీ బేగ్, జిల్లా పంచాయితీ అధికారి వీరబుచ్చయ్య,సి.ఐ లు కృష్ణ, శ్రీనివాస్, మొగిలి,ఎస్.ఐ లు హిందూ ఉత్సవ కమిట్ సభ్యులు, మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.



## అనాధ వృద్ధురాలికి అంతిమ సంస్కారాలు...

**- అన్నీ తానై నిర్వహించిన నిర్వాహకులు నర్సయ్య గౌడ్**

**సూర్య గంభీరావుపేట**

ఏ దిక్కులేని వాళ్ళకి ఆ దేవుడే దిక్కని నమ్మి వచ్చిన అనాధ ఆశ్రమ వాసి నిజామాబాదు జిల్లాకు చెందిన రత్నమ్మ (90) అనే వృద్ధురాలు కు అన్నీ తానే స్వయంగా అంతిమ సంస్కారం నిర్వహించి మానవతా మూర్తికి మరో ప్రతిరూపంగా మా అనాధ అభాగ్యుల వృద్ధాశ్రమ నిర్వాహకులు (మాజి జడ్పీటీసీ )మల్లుగారి నర్సయ్య గౌడ్ ఆదర్శంగా నిలిచారు. గంభీరావుపేట మండల కేంద్రంలో గత 18 సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ పొందకుండా విరాళాలు సేకరించకుండా ఆత్మీయుల సహకారంతో స్వయంగా అన్నీ తానే అనాధ వృద్ధులను ఆదరించిఅక్కున చేర్చుకుని ఆశ్రయం కల్పిస్తూ స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న మా అనాధ అభాగ్య వృద్ధాశ్రమంలో గత ఐదు సంవత్సరాల నుండి ఆవాసముంటున్న రత్నమ్మ మంగళవారం ఉదయం పరమపదించారు. గత మూడు వారాల నుండి మంచం పైన నే అనారోగ్యంతో బాధపడుతున్న రత్నమ్మకు వైద్య సేవలతో పాటు నర్సయ్య గౌడ్ స్వయంగా అంతిమ శ్వాస వరకు సేవలు అందించారు. మానవతా సంబంధమే పవిత్రమైనదిగా భావించి స్వయంగా రత్నమ్మకు అంతిమ సంస్కారాలు లాంఛనంగా నిర్వహించారు. ఇప్పటివరకు ఆశ్రమంలో 26 మంది చనిపోగా నర్సయ్య గౌడ్ స్వయంగా దహన సంస్కారాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా నర్సయ్య గౌడ్ రత్నమ్మ మృతి అట్లా స్పందిస్తూ 1000 అశ్వమేధ యాగాల కన్నా లక్ష దేవాలయాల దర్శన భాగ్యం కన్నా అనాధ శవం అంతిమ సంస్కారం వల్ల కలిగే పుణ్యం పవిత్రమైందని అన్నారు. అబ్యాగ్యులను ఆదుకోవడం ఆదరించడం సామాజిక బాధ్యతగా భావించాలన్నారు.రత్నమ్మ మృతి పట్ల వృద్ధాశ్రమంలోని వృద్ధులందరూ శోకసముద్రంలో మునిగిపోయారు. రత్నమ్మ దూరపు బంధువులు రోదిస్తూ చిన్నప్పటినుండి మాకు ఎన్నో సేవలు చేశారు గాని నరసయ్య గౌడ్ కి మాత్రమే సేవలు చేసే అదృష్టం కలిగిందని శోకసముద్రంలో మునిగిపోయారు. నరసయ్య గౌడ్ సేవా భావానికి పలువురు మానవతావాదులు ప్రశంసలు అందిస్తూ ఆదర్శమూర్తిగా అభినందించారు. ఈ అంత్యక్రియలలో పలువురు మానవతావాదులు మేకర్తి శ్రీనివాస్,కిషన్ రావు సింగారం గ్రామ హెల్పింగ్ హాండ్స్ నాగరాజ్ నరేష్ మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి జోగయ్యగారి హరీష్ చేపూరి సంతోష్ చారి బొంగు మల్లేశం యాదవ్ మృతురాలి దూరపు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

**- రైతు సంఘం ధర్నా లో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

**సూర్య కరీంనగర్ టౌన్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహించక తప్పదని, ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు రుణమాఫీ పై రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాలలో భాగంగా మంగళవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతు సంఘం (ఎ.ఐ కె.ఎస్) కరీం నగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి కాంతాల శ్రీనివాస్ రెడ్డి,కంది రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమానికి సంఘీభావం తెలపడానికి వచ్చిన సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచినప్పటికీ రైతాంగాన్ని నట్టేట ముంచే నిర్ణయాలు చేస్తుందని, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో తెలంగాణ రైతు సంఘం రైతుల పక్షాన ఆందోళనలు నిర్వహిస్తుందని,రాష్ట్రంలో రైతుల రుణమాఫీ పై రైతులు తీవ్ర ఆందోళనలో, అయోమయంలో ఉన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు అనేక అడ్డంకులు,సాకులు చూపుతోందని,వెయ్యి రూపాయల నుండి రెండు లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేయాలని,రెండు లక్షల కంటే ఎక్కువ ఉంటే మిగతావి రైతులు చెల్లించాలనే ఆంక్షలు ఎత్తివేయాలని,రేషన్ కార్డులు ఇవ్వాలని, రైతుబంధు పేరును రైతు భరోసాగా మార్చిందని యాసంగి,వర్షాకాలం పంటలకు సంబంధించిన రైతు భరోసా డబ్బులు ఇప్పటికి ఇవ్వలేదని దానిపైన ఒక నిర్దిష్టమైన ప్రణాళిక చేయలేదని,రైతులకు ఎలాంటి నష్టపరిహారం జరిగినా సీపీఐ చూస్తూ ఊరుకోదని రానున్న రోజుల్లో పెద్దయెత్తున ఉద్యమిస్తామని వెంకటస్వామి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు పొనగంటి కేదారి,జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షులు అందె స్వామి,రైతు సంఘం నాయకులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,ఎలగంధుల రాజయ్య,చిన్న స్వామి,నలువాల సదానందం, పుట్ట సంపత్,మంద ఎల్లయ్య, నాంపెల్లి, బాపురెడ్డి, ఉస్మాన్, పుల్లయ్య,రాములు తదితరులున్నారు.



## నల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**సూర్య ఓదెల**



ఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామ ప్రజలు విష జ్వరాలతో బాధపడుతూ ఉండడంతో బి ఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి కి స్థానికులు విషయం వివరించారు. దానికి స్పందించి ఆయన కరీంనగర్ కెల్విన్ హాస్పిటల్ వారితో మాట్లాడి నల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మంగళవారం రోజు ఏర్పాటు చేశారు. రోగులకు కావలసిన మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మనోహర్ రెడ్డి తో పాటు కెల్విన్ హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లు, స్థానిక ఆర్ఎం పి వైద్యుడు గట్టు రాము, స్థానిక బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 లో ఏరియాలో పర్యటించిన ఫారెస్ట్రీ విభాగం ఎ.జి.ఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కార్పొరేట్ ఫారెస్ట్రీ విభాగం అడిషనల్ జనరల్ మేనేజర్ డబ్ల్యూ.వివేక్ బాబు మంగళవారం ఆర్జీ-3 ఏరియాలో పర్యటించారు. ముందుగా వారు ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ని కలసి ఈ సంవత్సరం ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 160 హెక్టార్ల విస్తీర్ణంలో మొక్కలు నాటే లక్ష్యానికి సంబంధించి, ఇప్పటివరకు వివిధ గనులు మరియు ఓబీ డంపులపై నాటిన మొక్కలు వాటి సంరక్షణ పై చర్చించారు. అనంతరం ఏరియాలోని వివిధ స్థలాలలో నాటిన మొక్కలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. వారితో పాటు ఫారెస్ట్ అధికారి కళ్యాణ్ ఉన్నారు.

## పాలకుర్తి మండల వ్యవసాయ అధికారిగా ప్రమోద్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

పాలకుర్తి మండల వ్యవసాయ అధికారిగా బండి ప్రమోద్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీలో భాగంగా ప్రమోద్ కుమార్ కమాన్ పూర్ మండలం నుండి పాలకుర్తి మండలానికి బదిలీపై వెళ్లారు. ఇక్కడ పనిచేసిన వ్యవసాయ అధికారి వేరే చోటికి బదిలీ కాగా ఆయన స్థానంలో పాలకుర్తి కి రావడం జరిగింది. రైతులు ఏదైనా సమస్య ఉన్న తమను నేరుగా సంప్రదించాలని ప్రమోద్ కుమార్ కోరారు. ఏదైనా సమాచారం కోసం సెల్ నెంబర్ 7382680555 కు సంప్రదించాలని అన్నారు. రైతులు ఏ సమస్య వచ్చినా నేరుగా కలవాలని అలాగే రైతులకు చేరువలో ఉండగలనని ఆయన తెలిపారు.

## పూర్వ విద్యార్థినిలు పాఠశాలకు డెబ్బై వేల విరాళం

**సూర్య మంథని రూరల్**



మంథనిలో నీ జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలలో 79,80. సంవత్సరానికి పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థునీలు పాఠశాలకు బుల్ సౌండ్ సిస్టం, పద హారు కుర్చీలు, ఆట వస్తువుల కొరకు ఏడు వేల రూపాయలు మొత్తంగా 40 వేల రూపాయలు విలువ చేసే వస్తు సామాగ్రిని అందించారు. అనంతరం పూర్వ విద్యార్థినిలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ తాను కూడా ఈ పాఠశాల లో చదివి ఉపాధ్యాయురాలుగా స్థిరపడ్డానని మా తోటి విద్యార్థిని కూడా ప్రస్తుతం వారి వారి రంగాల్లో మంచి మంచి స్థానాల్లో ఉన్నారని,మీరు కూడా బాగా చదివి పాఠశాలకు మన మంథని కి మంచి పేరు తీసుకొచ్చి జీవితంలో స్థిరపడి పేద విద్యార్థులకు సహాయం చేసే స్థితిలో ఉండాలనీ విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలకు వస్తు సామాగ్రిని అందజేసిన పూర్వ విద్యార్థినిలను పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ ,మాధవి, పరంజ్యోతి మరియు ఉపాధ్యాయులు భరత్ రెడ్డి ,పోచయ్య, కుమార్ ,కృష్ణారెడ్డి, శ్రీనివాస్ శేషాద్రి, శంకరయ్య, కేశవులు తదితరులు సన్మానించారు.

## అధికారులకు క్వార్టర్స్ కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామ గుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు సెంటినరీ కాలనీలో గల నివాస గృహాల(క్వార్టర్స్) కేటాయింపు కొరకు సోమవారం జి.ఎం. కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. దీనికి సంబంధించి 29 మంది అధికారులు దరఖాస్తు చేసుకోగా, 28 మంది హాజరయ్యారు. వీరిలో అర్హత, సీనియారిటీ ప్రకారం 19 మంది క్వార్టర్స్ ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే కేటాయింపు పత్రాలు అందజేస్తామని ఇంచార్జ్ ఎస్వోటు జిఎం, ఓ.సి.-1 ప్రాజెక్ట్ అధికారి నలజాల రాధాకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డి.వై.పి.ఎం. గుర్రం శ్రీహరి, క్వార్టర్స్ విభాగం క్లర్క్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.